www.vishalabharati.com
epaper.vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
20 ఆగస్టు 2023
సంపుటి:1 సంచిక:306

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## వెస్ట్ సిటీ ధరలతో ఈస్ట్ సిటీకి డిమాండ్

భూముల వేలంతో బహిరంగ మార్కెట్ ధరలపై ప్రభావం

10ఏళ్లలో ఓఆర్ఆర్ లోపల భారీగా పెరగనున్న ధరలు

ఇకపై నగర వ్యాప్తంగా మరింత వేగంగా నిర్మాణ రంగం

విశాలభారతి రియల్ టాక్‌తో హరిహర నిర్మాణ సంస్థ చైర్మన్ యాదవరెడ్డి.

8



# కారు 'గెలుపు' గుర్రాలపై స్పష్టత..!!

రెండు విడతలుగా అధికార పార్టీ అభ్యర్థుల జాబితా

86 నుంచి 105 మందితో తొలి జాబితా

కమ్యూనిస్టు పార్టీల పొత్తు తర్వాతే రెండో జాబితా

ఈ నెల 21న తొలి జాబితా విడుదలకు ముహుర్తం ఖారారు

రెండో జాబితా అభ్యర్థుల కోసం ఫ్లాష్ సర్వే

ఉత్కంఠ రేపుతున్న జనగాం, స్టేసన్ ఘనపూర్, ఉప్పల్

ప్రగతి భవన్ అపాయింట్ మెంట్ కోసం నేతల పడిగాపులు

కేటీఆర్, హరీశ్ రావులకు అసంతృప్తుల బుజ్జగింపుల బాధ్యత

బీఆర్ఎస్ జాబితా లీక్ పై పలు అనుమానాలు

**హైదరాబాద్,విశాలభారతి:**

సోమవారం మధ్యాహ్నం సమయంలో అధికార పార్టీ బీఆర్ఎస్ (BRS) తొలి అభ్యర్థుల జాబితాను రిలీజ్ చేయనుంది. దాదాపు 112 మందితో జాబితా సిద్ధమయినట్లు తెలుస్తోంది. 95 శాతానికి పైగా సిట్టింగ్ లకే సీట్లు ఖరారు అయినట్లు సమాచారం. సీట్లు ఇవ్వడం లేదని నేరుగా అభ్యర్థులకే ఇప్పటికే సమాచారం అందించినట్లు, అసంతృప్తులతో నేరా అధిష్టానం మాట్లాడుతున్నారు. తాజాగా అందుతున్న సమాచారం మేరకు తొలి జాబితాలో 86 105 మంది ఉన్నట్లు తెలుస్తోంది. ప్రగతిభవన్ వేదికగా స్వయానా సీఎం ముఖ్యమంత్రి కేసీఆర్ అభ్యర్థులను పిలిచి వారి సమక్షంలోనే రిలీజ్ చేస్తారని విశ్వసనీయ వర్గాల సమాచారం. కాగా 15%మంది సిట్టింగ్‌లకు టికెట్ లభించే అవకాశం లేదని నిర్ధారణ కావడంతో వీరిలో కొందరు అధినేతను కలిసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. మరికొందరు సిట్టింగ్‌లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి హరీశ్‌రావు తదితరులను కలిసి ఒత్తిడి పెంచాలని భావిస్తున్నారట.

**లీక్ చేసింది అందుకేనా?**

బీఆర్ఎస్ అధికారికంగా తొలి జాబితాను రిలీజ్ చేయకముందే.. తెలంగాణలోని 10 ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన

..మిగతా | 2 | లో

# ఈ నెల 26న చేవెళ్ల ప్రజాగర్జన

అదే వేదికగా ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ విడుదల

ఓబీసీ, మహిళా డిక్లరేషన్ కోసం సబ్ కమిటీ ఏర్పాటు

ఈ నెల 21 నుంచి 25 వరకు నియోజకవర్గ స్థాయిలో మీటింగ్స్

ప్రజల్లోకి విస్తృతంగా 'తిరగబడదాంతరిమికొడదాం' నినాదం

మహిళా డిక్లరేషన్ సభకు ప్రియాంక గాంధీ

సోనియా గాంధీ చేతుల మీదుగా పార్టీ మేనిఫెస్టో విడుదల

నెల రోజులపాటు ప్రజల్లోకి 'ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు'

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,విశాలభారతి:**

ఈ నెల 26న సాయంత్రం 4 గంటలకు చేవెళ్ల ప్రజాగర్జన సభ నిర్వహిస్తాం. ఈ సభలోనే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను విడుదల చేస్తామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) విస్తృతస్థాయి సమావేశం గాంధీభవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ఏఐసీసీ ఇంఛార్జీ మాణిక్‌రావు ఠాక్రే, ఏఐసీసీ ఇంఛార్జి కార్యదర్శి మన్సూర్ అలీ ఖాన్, ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి శ్రీధర్‌బాబు, ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాస్కీ, ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు.

అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. చేవెళ్ల ప్రజాగర్జన సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరవుతారని పేర్కొన్నారు. ఈ నెల 21 నుంచి 25 వరకు రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి సమావేశాలు నిర్వహిస్తామన్నారు. 'తిరగబడదాంతరిమికొడదాం' కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వరంగల్‌లో ఈ నెల 29న మైనార్టీ డిక్లరేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఓబీసీ, మహిళా డిక్లరేషన్ల కోసం సబ్ కమిటీని నియమించనున్నట్లు వెల్లడించారు. మహిళా డిక్లరేషన్ సభకు ప్రియాంక గాంధీని ఆహ్వానిస్తామని, సోనియా గాంధీ చేతుల మీదుగా పార్టీ మేనిఫెస్టో ప్రకటిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నెల రోజులు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ ఏం చేయబోతుందో ప్రజలకు వివరిద్దామన్నారు.

## హానర్ సిగ్నాటిస్‌కు అనూహ్య స్పందన



2



# ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. విజయం బీజేపీదే

బిజెపి ఎమ్మెల్యే ప్రవాస్ వర్క్‌షాప్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

8 రాష్ట్రాల నుంచి 119 మంది ఎమ్మెల్యేలు హాజరు

వారం రోజుల పాటు తెలంగాణ జిల్లాలలో పర్యటన

**హైదరాబాద్-విశాలభారతి:**

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన ప్రజలు బిజెపికి పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారని కేంద్రమంత్రి,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి వెల్లడించారు. శనివారం ఆయన అధ్యక్షతన సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్స్‌లో బిజెపి ఎమ్మెల్యే ప్రవాస్ వర్క్‌షాప్‌లో కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, అస్సాం, ఒరిస్సా, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి వచ్చిన 119 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికలు వస్తేనే పథకాలు గుర్తుకు వస్తాయని ఆరోపించారు. బిజెపి 18 రాష్ట్రాల్లో పాలిస్తుంది అక్కడ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. తెలంగాణలో అభివృద్ధి కావాలంటే బిజెపి రావాల్సిన అవసరం ఉందన్నారు. వారం రోజుల పాటు తెలంగాణలో వివిధ రాష్ట్రాల కు చెందిన ఎమ్మెల్యేలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించి.. ప్రజల ఆకాంక్షల మీద నివేదికను అందజేస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రవాస్ వర్క్‌షాప్ తెలంగాణ ఇన్‌చార్జ్, ఎంపి అప్రజిత సారంగి తెలంగాణ ఎన్నికల ఇన్‌చార్జ్ ప్రకాష్ జవదేకర్, అరవింద్ మీనన్, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జ్ మురళీధర్ రావు, జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, ఈటల రాజేందర్, బంగారు శృతి, ప్రదీప్‌కుమార్,నల్లు ఇంద్రసేనారెడ్డి, బిజెపి జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలకు 2023లోనే సినిమా చూపిస్తం

కులం, మతం పేరుతో చిచ్చు పెట్టాలని -ప్రయత్నిస్తున్నారని విపక్షాలపై ఫైర్

ఎవరెన్ని కుట్రలు చేసినా సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టటం ఖాయం

ఇందిరాపార్క్-వీఎస్టీ స్టీల్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

బ్రిడ్జి ప్రారంభంతో 25 నిమిషాల సమయం ఆదా కానుందని వెల్లడి



**హైదరాబాద్-విశాలభారతి:**

నగరంలో మరో స్టీల్ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది. దక్షిణ భారత దేశంలోనే మొదటి పొడవైన స్టీల్ బ్రిడ్జ్ ను మంత్రి కేటీఆర్ శనివారం ప్రారంభించారు. జీహెచ్ఎంసీ చరిత్రలోనే ఈ బ్రిడ్జికి ఓ ప్రత్యేకత ఉంది. తొలిసారి భూసేకరణ లేకుండానే ఈ బ్రిడ్జిని నిర్మించారు. ఈ బ్రిడ్జికి మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి పేరు పెట్టారు. ఇందిరా పార్క్ చౌరస్తా నుంచి ఆర్టీసీ బస్ భవన్ సమీపంలోని వీఎస్టీ చౌరస్తా వరకు ఈ బ్రిడ్జిని నిర్మించారు. ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో ప్రారంభించిన 36వ బ్రిడ్జిగా పేర్కొన్నారు. రాష్ట్రంలో కొంత మంది మతం పేరుతో చిచ్చు పెట్టాలని కొందరు ప్రయత్నిస్తున్నారని విపక్షాలపై మంత్రి ఫైర్ అయ్యారు. ఎవరెన్ని కుట్రలు చేసినా సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టటం ఖాయమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలకు 2023లోనే సినిమా చూపిస్తామంటూ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్ఆర్‌డీపీలో భాగంగా 48 ప్రాజెక్టులు చేపట్టింది. ఇప్పటి వరకు 35 ప్రాజెక్టులయ్యాయి. వాటిలో 19 ఫ్లై ఓవర్లు, ఐదు అండర్‌పాస్‌లు, 7 ఆర్వోబీ/ఆర్‌యూబీ, ఒక కేబుల్ బ్రిడ్జి, పంజాగుట్ట స్టీల్ బ్రిడ్జి, పంజాగుట్ట రహదారి, ఓఆర్ఆర్ మెదక్ రోడ్ ఉంది. 20వ ఫ్లై ఓవర్‌గా ఈ స్టీల్ బ్రిడ్జి నిలవనుంది. స్టీల్ బ్రిడ్జి నిర్మాణంతో లోయర్ ట్యాంక్ బండ్ నుంచి వీఎస్టీ వరకు 5 నిమిషాల్లో వెళ్లొచ్చు. అంటే అరగంట జర్నీలో 25 నిమిషాల సమయం ఆదా కానుందన్నారు. సికింద్రాబాద్, తార్నాక, ఓయూ, చర్లపల్లి, అంబర్‌పేట, రామంతపూర్, ఉప్పల్ మీదుగా వరంగల్ వైపు వెళ్లే

..మిగతా | 2 | లో



# ఎక్కడ పోటీ చేయాలన్నది పార్టీ నిర్ణయం

- పెద్దపల్లిలో బాలిక హత్య కేసును నీరు గార్చారు
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

**హైదరాబాద్,విశాలభారతి :** తాను ఎక్కడ పోటీ చేయాలన్నది పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఆరోపించారు. పెద్దపల్లిలో బాలిక హత్య కేసును నీరు గార్చారని మండిపడ్డారు. హత్యలు, అత్యాచారాల్లో బాధితులను ప్రలోభపెడుతున్నారంటూ విమర్శించారు. ఈ మేరకు కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. 'బాలిక మరణాన్ని ఆత్మహత్యగా తేల్చేశారు. దిశ కంటే దారుణమైన ఘటన ఇది. బీఆర్ఎస్ మంత్రే కేసును మూసే ప్రయత్నం చేస్తున్నారు. బాలిక కేసులో సీఎంవో నుంచి పోలీసులపై ఒత్తిడి తెస్తున్నారు. పెద్దపల్లి ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి' అని బండి సంజయ్ డిమాండ్ చేశారు. డబ్బుల కోసమే కాంగ్రెస్ ఆశావహుల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నారని బండి సంజయ్ ఆరోపించారు.



## ఘనంగా కాసాని జ్ఞానేశ్వర్ బర్త్ డే వేడుకలు

**హైదరాబాద్, విశాల భారతి:**

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బర్త్‌డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాస్ నాయడు ఆధ్వర్యంలో వేద పండితుల సమక్షంలో మంగళవాయిద్యాల మధ్య పార్టీ శ్రేణులు అభిమానులు ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ వేదపండితులు ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణుల కాసానికి సన్మానాలు చేస్తూ, కేక్ కట్ చేసి సెల్ఫీలు దిగుతూ సందడి

..మిగతా | 2 | లో



# పల్లా గో బ్యాక్

**జనగామ,విశాలభారతి:**
జనగామలో టెన్షన్ వాతావరణం నెలకొన్నది. తమ నేతకే టికెట్ ఇవ్వాలంటూ ముత్తిరెడ్డి అనుచరులు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. పల్లా గోబ్యాక్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. మరోవైపు జనగామలో పోలీసులు సైతం భారీగా మోహరించారు. ఈ సందర్భంగా ముత్తిరెడ్డి అనుచరులు మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ముత్తిరెడ్డికే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డికి సహరించబోమని స్పష్టం చేశారు. జనగామ టికెట్ పల్లారాజేశ్వర్ రెడ్డికి ఇవ్వబోతున్నారంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముత్తిరెడ్డి అనుచరులు రంగంలోకి దిగారు. జనగామలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు.

# కారు 'గెలుపు' గుర్రాలపై స్పష్టత..!!

**మొదటిపేజీ తరువాయి**
అభ్యర్థుల జాబితా ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బీఆర్ఎస్‌కు చెందిన కొందరు ముఖ్యులే దీన్ని వైరల్ చేస్తుండటంతో ఇది నిజంగానే లీకైన అభ్యర్థుల జాబితా అని కొందరు గట్టిగా నమ్ముతున్నారు. అయితే ఇంకొందరేమో ఈ జాబితాను కొట్టి పారేస్తున్నారు. ఎందుకంటే.. ఇందులో కొందరు సిట్టింగ్‌లు పేర్లు, ఇంకొన్ని నియోజకవర్గాల్లో కొత్త వ్యక్తుల పేర్లు, కొన్నిరోజులుగా పార్టీ మారుతున్నారనే సిట్టింగుల పేర్లు ఉండటమే ఇందుకు కారణం. ఏదైతేనేమీ అభ్యర్థులను ముందుగానే సిద్ధం చేయాలని ఆలోచనతో గులాబీ పార్టీ వ్యూహం ప్రకారమే ఈ జాబితాను వైరల్ చేసినట్లు తెలుస్తోంది.

**పల్లాకు ప్రమోషన్ ఖాయామా?**
జనగాం నుంచి పల్లా రాజేశ్వర్ రెడ్డికి టికెట్ ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఆ మేరకు వైరల్ అవుతున్న జాబితాలో ఆయన పేరు కనిపించింది. భూ ఆరోపణల కారణంగా ముత్తిరెడ్డిని సీఎం దూరం పెట్టినట్లు వార్తలు వచ్చాయి. ఆయనకు ఎమ్మెల్సీ ఇస్తున్నట్లు కూడా చెప్పుకుంటున్నారు. ఇక స్టేషన్ ఘనపూర్ హాట్ టాఫిక్ గా మారుతుంది. తాడికొండ రాజయ్యకు సీటు ఇస్తామని చెప్పిన సీఎం చివరి నిమిషంలో కడియం శ్రీహరిని తెర మీదకు తీసుకొచ్చాడు. రాజయ్యకు ఈసారి ఎమ్మెల్సీ ఇస్తానని చెప్పినట్లు తెలుస్తోంది. ఇక కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న దాదాపు అందరికీ టికెట్లు ఇచ్చేసినట్లేనని భావిస్తున్నారు. కేవలం ఆత్రం సక్కు విషయంలో ఆచితూచి వ్యవహారిస్తున్నట్లు సమాచారం. ఆసిఫాబాద్, ఉప్పల్, జనగామ, స్టేషన్ ఘాన్ పూర్, అంబర్‌పేట, వరంగల్ తూర్పు,కొత్తగూడెం, ఖానాపూర్, పెద్దపల్లి, రామగుండం తదితర నియోజకవర్గాల్లో మార్పులు ఉండే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ముందునుంచి బీఆర్ఎస్ లో ఉన్న కోవా లక్ష్మికి సీటు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇక కేసీఆర్ అధికారిక జాబితా వస్తేగానీ పూర్తి క్లారిటీ రాదు.

**కమ్యూనిస్టుల పొత్తు తర్వాతే రెండో జాబితా**
ఉభయ కమ్యూనిస్టు పార్టీలైన సీపీఎం, సీపీఐతో బీఆర్ఎస్ ఎన్నికల పొత్తు కుదిరితే.. మునుగోడు, భద్రాచలం స్థానాలను వారికి వదిలేయాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్టు సమాచారం. అలాగే ఇతర పార్టీల నుంచి ఒకరిద్దరి చేరికలపై స్పష్టత వచ్చిన తర్వాత రెండో జాబితా విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

## వైరల్ అవుతున్న జాబితాలో ఉన్నది వీరే

**01 : హైదరాబాద్: (05)**
ముషీరాబాద్ : ముఠాగోపాల్
ఖైరతాబాద్ : దానం నాగేందర్
జూబ్లీహిల్స్ : మాగంటి గోపీనాథ్
సనత్ నగర్: తలసాని శ్రీనివాస్
సికింద్రాబాద్ : పద్మారావు
**02 : ఉమ్మడి రంగారెడ్డి జిల్లా : (10)**
మేడ్చల్ : మల్లారెడ్డి
మల్కాజ్‌గిరి : మైనంపల్లి హన్మంతరావు
కుత్బుల్లాపూర్ : కేపీ వివేకానంద
కూకట్‌పల్లి : మాధవరం కృష్ణారావు
ఇబ్రహీంపట్నం : మంచిరెడ్డి కిషన్ రెడ్డి
ఎల్బీనగర్ : దేవి రెడ్డి సుధీర్ రెడ్డి
మహేశ్వరంలో సబితా ఇంద్రారెడ్డి
శేర్లింగంపల్లి : అరికెపూడి గాంధీ
వికారాబాద్ : మెతుకు ఆనంద్
తాండూరు : పైలెట్ రోహిత్ రెడ్డి
**03 : ఉమ్మడి నల్గొండ జిల్లా : (07)**
సూర్యాపేట : జగదీష్ రెడ్డి
నల్గొండ : కంచర్ల భూపాల్ రెడ్డి
హుజూర్‌నగర్ : శానంపూడి సైదిరెడ్డి
భువనగిరి : పైళ్ల శేఖర్ రెడ్డి
నకిరేకల్ : చిరుమర్తి లింగయ్య
తుంగతుర్తి : గాదరి కిషోర్
ఆలేరు : గొంగిడి సునీత
**04 : ఉమ్మడి కరీంనగర్ జిల్లా : (06)**
కరీంనగర్ : గంగుల కమలాకర్
సిరిసిల్ల : కేటీఆర్
మనకొండురు : రసమయి బాలకిషన్
రామగుండం : కోరుగంటి చందర్
కోరుట్ల : విద్యాసాగర్ రావు
హుస్నాబాద్ : ఒడితల సతీష్
**05: ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా : (07)**
కొడంగల్ : పట్నం నరేందర్ రెడ్డి
జడ్చర్ల : లక్ష్మారెడ్డి
మహబూబ్‌నగర్ : శ్రీనివాస్ గౌడ్
దేవరకద్ర : ఆల వెంకటేశ్వర్ రెడ్డి
మక్తల్ : చిట్టెం రామ్మోహన్ రెడ్డి
వనపర్తి : నిరంజన్ రెడ్డి
నాగర్ కర్నూల్ : మర్రి జనార్దన్ రెడ్డి
**06 : ఉమ్మడి ఖమ్మం జిల్లా : (05)**
పినపాక : రేగా కాంతారావు
ఇల్లందు : బానోతు హరిప్రియ నాయక్
ఖమ్మం : పువ్వాడ అజయ్
పాలేరు : కందాల ఉపేందర్ రెడ్డి
సత్తుపల్లి : సండ్ర వెంకట వీరయ్య
**07 : ఉమ్మడి వరంగల్ జిల్లా : (09)**
పాలకుర్తి : ఎర్రబెల్లి దయాకర్ రావు
నర్సంపేట : పెద్ది సుదర్శన్ రెడ్డి
పరకాల : చల్ల ధర్మారెడ్డి
వరంగల్ పశ్చిమ : దాస్యం వినయ్ భాస్కర్
వరంగల్ తూర్పు : వద్దిరాజు రవిచంద్ర
స్టేషన్ ఘన్‌పూర్ : కడియం శ్రీహరి
జనగాం : పల్లా రాజేశ్వర్ రెడ్డి
వర్ధన్నపేట : ఆరూరి రమేష్
భూపాలపల్లి : గండ్ర వెంకట రమణారెడ్డి
**08 : ఉమ్మడి మెదక్ జిల్లా : (04)**
సిద్దిపేట : హరీష్ రావు
దుబ్బాక : కొత్త ప్రభాకర్ రెడ్డి
గజ్వేల్ : కేసీఆర్
పఠాన్ చేరు : గూడెం మహిపాల్ రెడ్డి
**09 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా : (05)**
చెన్నూరు : బాల్క సుమన్
అదిలాబాద్ : జోగు రామన్న
బోథ్ : రాథోడ్ బాపురావు
ఆసిఫాబాద్ : ఆత్రం సక్కు
నిర్మల్ : ఇంద్రకరణ్ రెడ్డి
10 : ఉమ్మడి నిజామాబాద్ జిల్లా : (06)
ఆర్మూర్ : జీవన్ రెడ్డి
**బోధన్ : షకీల్**
బాన్సువాడ : పోచారం శ్రీనివాస్
నిజామాబాద్ అర్బన్ : గణేష్ బిగాలా
నిజామాబాద్ రూరల్ : బాజిరెడ్డి గోవర్ధన్
బాల్కొండ : వేముల ప్రశాంత్ రెడ్డి








# హానర్ సిగ్నాటిస్‌కు అనూహ్య స్పందన

- **హానర్ హోమ్స్ నుండి అతిపెద్ద గేటెడ్ కమ్యూనిటీ.**
- **జనాలతో కిక్కిరిసిన సిగ్నాటిస్ లాంచింగ్ వేడుక**

**విశాలభారతి, హైదరాబాద్ :** మహానగరంలోనే అతిపెద్ద లగ్జిరియస్ ప్రాజెక్టుగా గుర్తింపు తెచ్చుకున్న హానర్ సిగ్నాటిస్‌కు జనాల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. శనివారం హానర్ హోమ్స్‌లో ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలోని ప్రాజెక్టు ప్రాంతంలో జరిగిన లాంచింగ్ వేడుక అట్టహాసంగా జరిగింది. కార్యక్రమాన్ని కొనుగోలుదారులు, సిటీ జనాలు భారీగా హాజరయ్యారు. ప్రముఖ నిర్మాణ సంస్థ హానర్ హోమ్స్‌లో నాలుగో ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టుగా సిగ్నాటిస్‌ను శనివారం ప్రారంభించారు. 27.5 ఎకరాల విస్తీర్ణంలో 78 లక్షల చదరపు అడుగుల నూతన ప్రాజెక్టును కూకట్ పల్లి హైటెక్ సిటీ సమీపంలో ఐడిఎల్ రోడ్ నందు గల ప్రాజెక్ట్ సైట్ వద్ద లాంఛ్ చేశారు. సంస్థ ప్రమోటర్, డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, బాలుచౌదరి, స్వప్న కుమార్, రాజమౌళి వివరించారు. హైదరాబాద్ నడిమధ్యన 27.5 ఎకరాల విస్తీర్ణంలో 18 టవర్లు, 3 ఎల్+జీ+25 ఫ్లోర్లు, 2 క్లబ్ హౌజ్‌లతో నిర్మాణం జరుగుతుంది. 3 బీహెచ్‌కే, 3.5 బీహెచ్‌కే ఫ్లాట్లను ఒక్కో ఫ్లోరుకు నాలుగు చొప్పున నిర్మిస్తున్నారు. హైదరాబాద్ నగర నడిబొడ్డున్న నిర్మిస్తున్న అతిపెద్ద గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టు ఇదేననీ ప్రమోటర్‌డైరెక్టర్లు వెంకటేశ్వర్లు వివరించారు. ఎన్నో విశేషాలు, విశిష్టతలు కలిగినటువంటి ఈ ప్రాజెక్టు లాంచ్ సందర్భంగా ఆకర్షణీయమైన ధరలో ఫ్లాట్లను ఆఫర్ చేస్తున్నామనీ స్వప్నకుమార్ అన్నారు. అత్యున్నత ప్రమాణాలతో మరో 10 మిలియన్ చదరపు అడుగుల ప్రాజెక్ట్ ప్లానింగ్ దశలో ఉందని బాలు చౌదరి తెలిపారు.

**సిగ్నాటిస్ విశిష్టతలెన్నో..**
27.5 ఎకరాల్లో జీ+25 ఫ్లోర్లతో 3266 అపార్టుమెంట్లు, 2 క్లబ్ హౌజ్‌లూ, 4 ప్రత్యేక టవర్లు, 2 స్విమ్మింగ్ పూల్స్, 20000 చదరపు అడుగుల విస్తీర్ణంలోని అతిపెదద్ జిమ్, 5 ఎకరాల విస్తీర్ణంలో ఉండేలా సెంట్రల్ పార్క్ వంటి సదుపాయాలతో కూడిన ఈ ప్రాజెక్టు మరెన్నో విశేషాలను కలిగి ఉందని, నగరవాసులకు లగ్జరీయస్ సదుపాయాలతో ఆల్ట్రా మోడ్రన్ ప్రాజెక్టును హానర్ హోమ్స్ అందుబాటులోకి తీసుకురానుంది.





# చెయ్యి పార్టీకి లీడర్ లేదు.. పువ్వు పార్టీకి క్యాడర్ లేదు..

- **కాంగ్రెస్, బీజేపీలది మేకపోతు గాంభీర్యమే**
- **కేసీఆర్, బీఆర్ఎస్ కు తిరుగు లేదు.**
- **23న సీఎం కేసీఆర్ మెదక్ జిల్లా పర్యటన**
- **వైద్యారోగ్య శాఖా మంత్రి హరీశ్‌రావు**



**మెదక్, విశాల భారతి:** 'కాంగ్రెస్, బీజేపీలది మేకపోతు గాంభీర్యమే.. కాంగ్రెస్ పార్టీకి లీడర్ లేదు.. బీజేపీకి క్యాడర్ లేదు.. కేసీఆర్‌కు బీఆర్ఎస్ కు తిరుగు లేదు'అని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఈ నెల 23 న సీఎం కేసీఆర్ మెదక్ జిల్లాలో పర్యటించనున్నారని తెలిపారు. శనివారం ఆయన మెదక్‌లో మాట్లాడుతూ బుధవారం నాడు ముందుగా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలను సీఎం ప్రారంభిస్తారన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు మెదక్ బహిరంగ సభకు హాజరవుతారని చెప్పారు. మెదక్ జిల్లాను సహకారం చేసి, కలెక్టరేట్ ఏర్పాటు చేసి, మెడికల్ కాలేజ్ మంజూరు చేసిన సీఎం ఇక్కడికి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జిల్లా ప్రజల దశాబ్దాల కలను సాకారం చేసిన సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపే సందర్భం ఇది అన్నారు. ఒక పండుగలాగా కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని పార్టీ శ్రేణులు సహా, జిల్లా ప్రజలందరికి పిలుపునిచ్చారు. జిల్లాలు కావడం వల్ల జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్లు ఏర్పడడం వల్ల ప్రజలకు మరింత సేవలు చేరువయ్యాయని హరీశ్‌రావు తెలిపారు. కార్యాలయాలన్నీ ఒకే దగ్గర ఉండటం వల్ల వేగంగా సేవలు అందుతాయన్నారు. ఉమ్మడి పాలనలో కలెక్టరేట్ల పరిస్థితి దారుణంగా ఉండేదని, మెదక్ జిల్లా ఏర్పాటు ఇక్కడి ప్రజల చిరకాల వాంఛ అన్నారు. మెదక్ రైలు తేవడం ఎన్నో ఏళ్ల కల. ఎంతోమంది హామీలు ఇచ్చారు గాని ఎవరూ నెరవేర్చలేదని హరీశ్‌రావు అన్నారు. ప్రధానమంత్రిగా, మెదక్ ఎంపీగా ఉండి కూడా ఇందిరా గాంధీ గారు ఉండి నెరవేర్చలేకపోయారన్నారు. కాంగ్రెస్ మాట తప్పినా, మెదక్ జిల్లా ప్రజల కలలు సీఎం కేసీఆర్ నెరవేర్చారన్నారు. ఇక్కడి పథకాలు చూసి ఇతర రాష్ట్రాలకు చెందిన నాయకులు ఆశ్చర్యపోతున్నారన్నారు.

**అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే..**
మూడోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే.. సీఎం అయ్యేది కేసీఆరేనని హరీశ్‌రావు అన్నారు. టికెట్లు ఇచ్చేందుకు దరఖాస్తులు తీసుకునే పరిస్థితి కాంగ్రెస్‌లో ఉందన్నారు. లీడర్లు లేకనే దరఖాస్తులు తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 35 నుంచి 40 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు వారికి లీడర్లే లేరన్నారు. ఫీజులు వసూలు చేస్తూ దరఖాస్తులు అమ్ముకుంటున్నరన్నారు. అభ్యర్థుల దరఖాస్తులు అమ్ముకున్న పార్టీ రేపు రాష్ట్రాన్ని కూడా అమ్ముతుంది. కర్ణాటకలో చెప్పింది ఒకటి, చేసేది ఒకటి. అక్కడ ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికే 99,999 లోపు రుణాలు మాఫీ చేస్తున్నాం. లక్ష ఆపై ఉన్న రుణాల మాఫీ కూడా త్వరలో పూర్తి చేసే ప్రక్రియ ప్రారంభిస్తామని చెప్పారు. రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అకౌంట్ పనిచేయకుంటే, వారి అకౌంట్ ఆపరేషన్లైస్ చేసి మాఫీ జరిగేలా చేస్తామని స్పష్టం చేశారు.

# ఘనంగా కాసాని జ్ఞానేశ్వర్ బర్త్ డే వేడుకలు

**మొదటిపేజీ తరువాయి**
చేశారు. టీడీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళలు భారీ సంఖ్యలో తరలి వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో మెంబర్ రావుల చంద్రశేఖర్ రెడ్డి, డిసిప్లినరీ కమిటీ మెంబర్ బంటు వెంకటేశ్వర్లు, జాతీయ పార్టీ కార్యదర్శి కాసాని వీరేష్, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శులు ఎ.కె. గంగాధర రావు, అజ్మీరారాజు నాయక్ , రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి శ్రీనివాసులు నాయుడు, మీడియా వ్యవహారాల కోఆర్డినేటర్ బియ్యని సురేష్ ,రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శులు మద్దూరి సాయి తులసి, సంధ్యపోగు రాజశేఖర్, కుర్రా ధనలక్ష్మి, మందూరి సాంబశివరావు, భిక్షపతి ముదిరాజ్ , బీసీ సెల్ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు శ్రీపతి సతీష్, ఐటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు హరికృష్ణ, లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు రఘువర్ధన్ ప్రతాప్, తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు షకీలారెడ్డి, మహబూబ్ నగర్ పార్లమెంట్ కమిటీ అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్, మల్కాజ్ గిరి పార్లమెంట్ కమిటీ అధ్యక్షుడు కందికంటి అశోక్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లీడర్లకు ప్రజలే సినిమా చూపిస్తరు

- **బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్**



**హైదరాబాద్, విశాల భారతి :** 2023 ఎన్నికల్లో ప్రతి పక్షాలకు సినిమా చూపిస్తామని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలకు బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్ , హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కౌంటర్ ఇచ్చారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు సినిమా చూపించబోతున్నారని.. అందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధంగా ఉండాలని సెటైర్లు విసిరారు. 'సినిమా చూపించినా, ట్రయల్ చూపించినా.. నాయకులు కాదు ప్రజలే చూపిస్తారని హితవు పలికారు. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్‌లో స్వాతంత్ర్యదినోత్సవం రోజున కూతురు పెళ్లికి వస్తున్న గిరిజన మహిళపై పోలీసులు దాడి చేస్తే సీఎం కేసీఆర్ స్పందించడం లేదని మండిపడ్డారు. ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే బాధితురాలికి క్షమాపణ చెప్పాలన్నారు. గిరిజన మహిళపై దాడి విషయంపై దర్యాప్తు చేయాలన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో దళిత బస్తీలో జనాలను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేస్తున్న పనులని ప్రజలు మర్చిపోరని, మర్లపడతారన్నారు. సీఎం సొంత నియోజకవర్గం గజ్వేల్ లో దళితబంధు, డబుల్ బెడ్ రూం కోసం రోడ్డు ఎక్కుతున్నారన్నారు. ఆందోళన చేస్తున్న వారిని పోలీసులను పెట్టి అరెస్ట్ చేయించారని మండిపడ్డారు. పోలీసులతో ఎన్నాళ్లు రాజ్యం నడిపిస్తారని ప్రశ్నించారు.



# ప్రతిపక్షాలకు 2023లోనే సినిమా చూపిస్తం

**మొదటిపేజీ తరువాయి**
వారికి ప్రయాణం సులభతరం అవుతుంది. హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని చెప్పిన మంత్రి కేటీఆర్.. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మంత్రి కేటీఆర్ వెల్లడించారు.
స్టీల్ బ్రిడ్జికు ప్రత్యేకతలు
బ్రిడ్జి పొడవు 2.62 కిలోమీటర్లు.. వెడల్పు నాలుగు లైన్లుగా నిర్మించారు. ఈ బ్రిడ్జి కోసం 12, 316 మెట్రిక్ టన్నుల ఉక్కు వినియోగించారు. 1 స్టీల్ పిల్లర్లు, 426 ఉక్కు దూలాలు ఉపయోగించారు. దక్షిణ భారత దేశంలోనే మొదటి పొడవైన స్టీల్ బ్రిడ్జ్. తొలిసారి భూసేకరణ లేకుండానే ఈ బ్రిడ్జిని నిర్మించారు. బ్రిడ్జికి వాడిన కాంక్రీట్ 60 100 ఏళ్లు, స్టీల్ 100 ఏళ్లకు పైగా మన్నికగా ఉంటుందని ఇంజినీర్లు చెబుతున్నారు. వంతెన నిర్మాణానికి దాదాపు 450కోట్ల రూపాయలు వెచ్చించారు.






# ఓటరు అవగాహనపై 5కె రన్ ర్యాలీ

**మిర్యాలగూడ , విశాల భారతి:** ఓటు హక్కు ప్రాధాన్యంపై పట్టణంలో శనివారం 5కె రన్ ని ర్వహించారు. పట్టణంలోని ఎన్ ఎస్ పి క్యాంప్ గ్రౌండ్ నుంచి, ప్రభుత్వ జూనియర్ కాలేజీ వరకు స్థానిక డీఎస్పీ వెంకటగిరి జెండా ఊపి, 5 కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా మిర్యాలగూడ నియోజకవర్గ స్వీప్ నోడల్ ఆఫీసర్ ప్రతాప్ నాయక్ అక్కడికి విచ్చేసి, కళాశాల విద్యార్థులకు, యువతకు, పౌరులకు, ఉపాధ్యాయులకు ఓటు యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు. ఓటు వజ్రాయుధమని, ప్రతి ఒక్కరూ నిజాయితీగా తమ ఓటును వినియోగించుకోవాలని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఓటరే నిజమైన పాలకులుగా ప్రజాప్రతినిధులను ఎంపిక చేసుకోవాలని అన్నారు. అనంతరం 5కే రన్ లో ఫస్ట్ ప్రైజ్ పొందిన గుడిపాటి కోటయ్యకు సీనియర్ సిటిజన్స్ కు శాలువా మెమొంటోలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్య నారాయణ, ఎస్ఐ. నర్సింహులు, శ్రీను నాయక్, స్థానిక తహశీల్దార్ అనిల్ కుమార్, ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి, జితేందర్ రెడ్డి, జానయ్య, సంగీత, మండల విద్యాధికారి బాలాజీ నాయక్, వివిధ మండలాల అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# లెఫ్ట్ కెనాల్‌కు నీటిని విడుదల చేయాలి

**సీపీఎం నేత, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

**మిర్యాలగూడ , విశాల భారతి:** నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్‌కు సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సీపీఎం నేత, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం ఈఈ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. హాజరైన రంగారెడ్డి మాట్లాడుతూ, సాగర్ ఆయకట్టులో సాగునీరు అందక పంట పొలాలు ఎండుతున్నాయని, ఎక్కువ రాష్ట్రాల్లో వర్షాలు కురవకపోవడం వల్ల సాగర్ ప్రాజెక్టుకు వరద నీరు రాలేదని దీనివల్ల సాగునీటి విడుదలపై సందిగ్ధత నెలకొందన్నారు. సాగునీరు వస్తుందని ఆశతో ఆయకట్టులో రైతులు పంటలు సాగు చేసుకున్నారని, ఇప్పుడు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. ఈ సీజన్లో ఆశించిన మేరకు వర్షాలు కురవకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, దాని ఫలితంగా బోర్లు బావులు కింద ఉన్న పంట పొలాలు సైతం ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులు కుంటలు నింపి, భూగర్భ జలాలు పెరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, రైతు సంఘం జిల్లా సహా కార్యదర్శి రాగి రెడ్డి, మంగారెడ్డి, సీపీఎం జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, పోలబోయిన వరలక్ష్మి, వినోద్ నాయక్,నాయకులు పగిడోజు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# చనిపోయిన మహిళ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**మఠంపల్లి, విశాల భారతి :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన గంద్రాతి లింగమ్మ కుటుంబ సభ్యులను శనివారం హుజూర్ నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఫొటోకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎమ్మెల్యేతో పాటు మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి, మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య పలువురు బీఆర్ఎస్ లీడర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇదేనా కేసీఆర్ సర్కార్ సంక్షేమం

**హైదరాబాద్,విశాలభారతి:**జీహెచ్ఎంసీ అధికారుల తీరుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలల ముందు నిర్ణయించిన దిశా మీటింగ్‌కు అధికారులు హాజరు కాకపోవడంపై సీరియస్ అయ్యారు. దిశా సమావేశం ఉందని తెలిసి ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం ఎలా పెట్టుకుంటారని అధికారులను కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఆర్వోబీ నిర్మాణానికి రైల్వే శాఖ ఒప్పుకున్నా.. జీహెచ్ఎంసీ సహకరించడం లేదని కిషన్ రెడ్డి దృష్టికి రైల్వే అధికారులు తీసుకొచ్చారు. రెండు రోజుల ముందు ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం పెట్టుకుని దిశా సమావేశానికి ఎలా డుమ్మా కొడతారు అంటూ గైర్హాజరయిన అధికారులపై మండిపడ్డారు కిషన్ రెడ్డి.

జీహెచ్ఎంసీ సహకారం లేని కారణంగా పనులు పెండింగ్‌లో పడుతున్నాయని, దిశ సమావేశం పెట్టుకుంటే కనీసం సమావేశంలో సమాధానం చెప్పేవారు కూడా లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైల్వే పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నా అందుకు తగిన సహకారం ఉండటం లేదనే ప్రాజెక్ట్స్ పనులు ఆలస్యం అవుతున్నాయని కేంద్ర మంత్రి చెప్పారు. హైదరాబాద్ కలెక్టర్ కు జీహెచ్ఎంసీ,



రైల్వే సిబ్బందిని కోఆర్డినేట్ చేసుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచించారు.

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అధ్యక్షతన బేగంపేట్ టూరిజం ప్లాజాలో జరిగిన (జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ) దిశ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజ్యసభ ఎంపీ కేశవరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, దిశ సభ్యులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ప్రధానంగా నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# కొత్త రేషన్‌కార్డుల జారీ ఉత్త ప్రచారమే





- **స్పష్టం చేసిన ప్రభుత్వం**
- **సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం**
- **ఎన్నాళ్ల నుంచో ఎదురుచూస్తున్న జనం**
- **ఎన్నికల సమీపిస్తున్న వేళ ఇకనైనా కొత్తవిస్తారమోనని ఆశతో ఎదురుచూపులు...**

**నిజామాబాద్, విశాలభారతి:** కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ ఆపేసి చాలా ఏండ్లయ్యింది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నేడో రేపో కొత్తవి అప్లికేషన్ పెట్టుకునేందుకు అవకాశం ఇస్తారేమోనని ఆశగా ఎదురుచూస్తున్నారు జనం. కొందరైతే సోషల్ మీడియాలో ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ సర్కార్ కొత్త రేషన్‌కార్డులు ఇచ్చేస్తుందహో అని ఊదరగొట్టేశారు. దీంతో శనివారం ఉదయం నుంచి అంతటా ఇదే చర్చ. అధికారులకు కూడా ఇదో తలనొప్పిగా మారిపోయింది. దీంతో ప్రభుత్వమే జోక్యం చేసుకుని సంబంధిత మంత్రితో ఇదంతా ఉత్తదేననే ప్రకటన ఇప్పించేవరకు వెళ్లింది. దీంతో ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న జనానికి ఇంకా ఎదురుచూపులు తప్పలేదని అర్థమయిపోయింది.

అయితే ఎన్నికలు ఇంకా ఎన్నో రోజులు లేనందున కొంత ఆలస్యమైనా కొత్త రేషన్‌కార్డులు ఇస్తారని, మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించేందుకు పోర్టల్ ఓపెన్ చేస్తారని ఎదురుచూ స్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటయిన తరువాత రేషన్‌కార్డులు జారీ చేసినా అవి కార్డుల రూపంలో రాలేదు. కార్డులు ముద్రించలేదు.

ఆధార్ నెంబర్, రేషన్ కార్డు నెంబర్ ఆధారంగానే రేషన్ తీసుకుంటున్నారు. ఈటల రాజేందర్ మంత్రిగా ఉన్నప్పుడు కార్డుల ముద్రణ ప్రక్రియ జరుగుందని భావించినా.. వాటిని పెండింగ్‌లో పెట్టేశారు. ఆ తరువాత వాటి జోలికి వెళ్లలేదు. గతంలో రేషన్‌కార్డులు ఉండేవి. వాటకి లామినేషన్ చేసి మరీ, ఇంటి కుటుంబసభ్యులు ఫోటోలతో ప్రచురించి ఉండేవి. తెలంగాణలో ఆ అవకాశామే లేకుండా పోయింది.

ఇప్పటికే రేషన్ ప్రింట్ పేపర్ తీసుకుని రేషన్‌దుకా ణాలకు వెళ్తున్నారు. ఇక ఇప్పట్లో కార్డుల ముద్రణ కూడా ఏమీ ఉండదు. ప్రభుత్వం మళ్లీ ఏర్పాటయిన తర్వాతే ఈ ముచ్చట. ఆలోగా పోర్టల్ ఓపెన్ చేస్తే కొత్తవారు, అర్హులైన వారు అప్ల చేసుకునే వీలుంది. చాలా మంది చనిపోయారు. వాటినీ తొలగించలేదు. కొత్త పేర్లు ఎక్కలేదు.. ఇవన్నీ పోర్టల్ ఓపెన్ చేస్తేనే సాధ్యమవుంది. దీనికి మరికొంతకాలం పట్టేలా ఉంది. అప్పటి వరకు నిరీక్షణ తప్పదు.

# విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలి

- **ఎస్ఎంసి చైర్మన్**
- **పాఠశాలలో సమస్యలను పరిష్కరించండి**
- **విద్యార్థుల జీవితాలతో చెలగాటాలొద్దు**



**చిట్యాల,విశాలభారతి:** విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు పాటుపడాలని ఎస్ఎంసి చైర్మన్ పోలేపల్లి సత్యనారాయణ అన్నారు.

చిట్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసి చైర్మన్ సత్యనాయణ, ఉపాధ్యాయురాలు మధుమతి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎంసి చైర్మన్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా బోధన చేయాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోగికారి మాధవి వ్యవహరిస్తుందని ఎస్ఎంసి చైర్మన్ అనే కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో తనకి సరైన సమాచారం ఇవ్వలేదని అన్నారు. ప్రతి విషయంలో ప్రధానోపాధ్యాయురాలు మిగతా ఉపాధ్యాయులను విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తుందని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సదరు ప్రధానోపాధ్యాయురాలి స్థానంలో మరొకరిని నియమించాలని ఎమ్మెల్యేని జిల్లా విద్యాశాఖ అధికారిని కోరనున్నట్లు తెలిపారు.

ఈ విషయమై సదరు ప్రధానోపాధ్యాయురాలు జి మాధవిని వివరణ కోరగా అనారోగ్య కారణంతో పాఠశాలకు రాలేకపోయానని సదరు ఎస్ఎంసి చైర్మన్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని త్వరలోనే అన్ని వాస్తవాలని వెల్లడిస్తానని తెలిపారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటలాడోద్దని సదరు పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు. చూడాలి మరి జిల్లా విద్యాశాఖ అధికారులు సమస్యను పరిష్కారం చేసి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇస్తారో లేదో ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కెరటం డాక్టర్ సత్యవతికి సన్మానం

- **తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర**
- **పీడీఎస్ యు నుండి మొదలైన ప్రస్థానం డాక్టరేట్ వరకు**
- **సత్యవతి అభినందన పలువురు ఉద్యమకారులు**





**హైదరాబాద్,విశాలభారతి:** ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ కెరటం బోయిన్ పల్లి సత్యవతి కి ఓయూ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ప్రపంచ పర్యావరణ పరిరక్షణ సమితి జాతీయ అద్యక్షులు డా.భద్ర అధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం సామాజిగూడా ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రో. కాశిం, ప్రో కొండా నాగేశ్వర్ రావు, పాటల పూదోట ఏపూరి సోమన్న పాల్గొని ప్రసంగించారు. మలిదశ తెలంగాణ ఉద్యమ కారిణి, పీడీఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బోయిన్ పల్లి సత్యవతి ఆంగ్ల సాహిత్యంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ ను పొందడం అభినందనీయమని అన్నారు. ప్రో కాశీం మాట్లాడుతూ వెనకబడిన పాలమూరు జిల్లా నుండి ఉస్మానియా యూనివర్సిటీ వరకు వచ్చి విప్లవ విద్యార్థి సంఘం లో పని చేయడం సమాజం కోసం పాటూ పడడం, ఆదర్శ మైన జీవితంను కొనసాగించడం గొప్ప విషయంగా చెప్పుకోవాలన్నారు . జార్జ్ రెడ్డి జంపాలా ప్రసాద్ వారసత్వంలో నిజాయితీగా పని చేసింది సత్య అని ఈ దేశంలో సావిత్రీ బాయ్ పులే టీచర్ అవ్వక పోయిఉంటే మహిళకు అవకాశాలు వచ్చేవి కావు అన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం పుస్తకాన్ని ఆమెకి బహుమతిగా ఇచ్చారు.

డా.కొండా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో సత్య అత్యంత క్రియాశీలక పాత్ర పోషిందని వేలాది సదస్సుల్లో పాల్గొని విద్యార్థులను, ప్రజలను చైతన్య పరిచి వారిని తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములను చేశారనీ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా తెలంగాణ రాష్ట్రం వచ్చేదాకా అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్ర సాధనలో భాగము అయ్యింది అన్నారు.ఈ క్రమంలోనే సత్య అనేక కేసులు, నిర్బంధాలు ఎదుర్కున్న ఎక్కడ వెనక అడుగు వేయక ముందు ఉంది అన్నారు. ఎన్ని ఉద్యమాలు చేసిన చదువును నిర్లక్ష్యం చేయకుండా డాక్టరేటు పొందడం గొప్ప విషయంగా కొనియాడారు. పాటల పూదోట ఎపూరి సోమన్న మాట్లాడుతు మంచి విలువలతో కూడిన రాజకీయాలను చేసి ప్రజలకి అతి దగ్గరగా అయిన సత్యా గౌతంలకు శుభ అభివందనం అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ నాయక్, పిడి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు మహేష్,బోయా హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గోపి, సావిత్రీ బాయ్ పులే ఫౌండేషన్ కార్యదర్శి పరమేశ్వరి, విజయ హేల్త్ ఫుడ్ ఎండీ విజయ, ఉస్మానియ యూనివర్శిటీ పరిశోధక విద్యార్థులు తిరుపతి, విష్ణు, రమణ ఆంజనేయులు, శ్రీనివాసు, ముత్యం, రాము, ప్రశాంత్, రాజేష్ వైఎస్ ఆర్ టిపి ముషీరాబాద్ కో ఆర్డినేటర్ ఆకుల ప్రవీణ్, సత్యవతీ తండ్రి రంగారావు, కుటుంబ సభ్యులు, స్నేహితులు ఉద్యమకారులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు వాయిదా

**భువనగిరికి, విశాల భారతి:** ఈనెల 20న హైదరాబాద్‌లో తలపెట్టిన ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును వర్షాల కారణంగా ఈ నెల 27 కు వాయిదా వేసినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 27న తెలంగాణ ఉద్యమకాల ఆత్మగౌరవ సదస్సుకు పార్టీలకతీతంగా హైదరాబాద్‌కు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.



# వచ్చే ఎన్నికల్లో బీఅర్ఎస్ పార్టీని ఓడించాలి

- **బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్**
- **బీఅర్ఎస్,కాంగ్రెస్‌ను వీడి బీఎస్పీ గూటికి.**
- **కాగజ్ నగర్ లో భారీ బైక్ ర్యాలీ.**
- **పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన అర్ఎస్పీ.**

**కాగజ్ నగర్,విశాల భారతి** వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించి, బీఎస్పీని గెలిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు.బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా శనివారం బీఎస్పీ అధ్వర్యంలో కాగజ్ నగర్ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం వాసవీ గార్డెన్ లో ముస్లీం మైనారిటీ నాయకులు శబ్బాఖాన్ అధ్వర్యంలో బీఅర్ఎస్,కాంగ్రెస్ పార్టీలకు చెందిన 100 మంది కార్యకర్తలు శనివారం బీఎస్పీలో చేరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే కోనేరు కొనప్పను ఓడించి సిర్పూర్ లో కోనప్ప బ్రదర్స్ అరాచకాలు,ఆగడాలను అరికట్టాలన్నారు.బీఎస్పీపై పూర్తి భరోసాతో బీఅర్ఎస్,కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన నాయకులు, కార్యకర్తలు బీఎస్పీలో చేరుతున్నారని అన్నారు.

సిర్పూర్ పేపర్ మిల్ కార్మికులకు ఇచ్చే రూ.35,000 బోనస్ వడ్డీతో సహా సెప్టెంబర్ 5 లోపు చెల్లించకపోతే కార్మికులతో పెద్ద ఎత్తున సమ్మె చేస్తామని హెచ్చించారు.కేసీఆర్ ప్రభుత్వ హాయంలో ప్రతి పేద కుటుంబానికి అన్యాయం జరిగిందన్నారు. దొంగతనం కేసులో ఖదీర్ ఖాన్ అనే ముస్లీం వ్యక్తిని మెదక్ పోలీసులు అరెస్టు చేసి ,విపరీతంగా కొట్టడం వలనే చనిపోయారన్నారు. హైదరాబాద్ లో ప్రజా సమస్యలపై పోరాటం చెస్తే పాత బస్తీకి చెందిన సామజిక కార్యకర్త హత్య షేక్ సయిూద్ బావజీర్ ను హత్య జరుగడం దారుణమన్నారు. హత్యకు ముందే సయిూద్ బావజీర్ హోం మంత్రికి మహమూద్ అలీకి ఫోన్ చేసి ఫిర్యాదు చేసిన ప్రభుత్వం అతని ప్రాణాలు కాపాడలేకపోయిందని విమర్శించారు.





# ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- జిన్నారం మండలంలో రూ. కోటి 40 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

**పటాన్ చెరు, విశాలభారతి :** ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతూ పట్టణాలు, పల్లెలను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్టు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిన్నారం మండల పరిధిలోని శివనగర్, నల్తూరు, ఖాజిపల్లి గ్రామాలతో పాటు బొల్లారం మున్సిపల్ పరిధిలో ఒక కోటి 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య ఉప కేంద్రాలు, అంతర్గత మురుగునీటి కాలువలు నిర్మాణ పనులకు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. కాజిపల్లి గ్రామంలో నిర్మించిన ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్, పశువైద్యశాల నూతన భవనాలను ప్రారంభించారు. అనంతరం జిన్నారం గ్రామంలో బీసీ బందు లబ్ధిదారుడు అనిల్ కుమార్ ఏర్పాటు చేసిన నూతన వ్యాపార సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం సకాలంలో అందించాలన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ వైద్య రంగానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే పటాన్ చెరు నియోజకవర్గం వ్యాప్తంగా 15 సబ్ సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ప్రతి సబ్ సెంటర్ నిర్మాణానికి 20 లక్షల రూపాయలు నిధులు కేటాయించడం తోపాటు శరవేగంగా నిర్మాణ పనులు చేపట్టబోతు న్నట్లు ఆయన తెలిపారు. కాజిపల్లిలో ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ మరియు పశువైద్యశాల భవన నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందించిన ఎస్ఎంఎస్ లైఫ్ సైన్సెస్ పరిశ్రమ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. గ్రామాల అభివృద్ధికి పరిశ్రమలు సామాజిక దృక్పథంతో ముందుకు రావాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, బొల్లారం మున్సిపల్ చైర్మన్ రోజా బాల్ రెడ్డి, చంద్రారెడ్డి, వెంకటేష్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాజేష్, అయ్యా గ్రామాల ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

**ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి**

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ లో స్థానిక చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డితో కలిసి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నిర్మించుటకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల చెంతకే వైద్య సేవలను తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిందని అన్నారు. పేద ప్రజల కోసం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ఆరోగ్య తెలంగాణ దిశగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు వి.చంద్రా రెడ్డి, కమిషనర్ సంగారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాధిక, మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి, కౌన్సిలర్లు వి. హనుమంత్ రెడ్డి, బీరప్ప, చంద్రయ్య, గోపాలమ్మ, బిఆర్టియు నాయకులు వర ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపిటి సి రత్నం తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ వచ్చిన తర్వాతనే అభివృద్ధి

**రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్**

**పటాన్ చెరు, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందాయని రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ అన్నారు. మంత్రులు కేటీఆర్ హరీష్ రావు, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సహకారంతో రామచంద్రపురం డివిజన్ ను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తున్నామన్నారు. డివిజన్ పరిధిలోని శ్రీ సాయి కాలనీలో శనివారం 35 లక్షల రూపాయలతోసిసి రోడ్డు పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. అనంతరం కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్ప నగేష్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ లైన్, పార్క్ అభివృద్ధి, ఓపెన్ డ్రైన్, రాయసముద్రం చెరువు సుందరీకరణ చేపడుతున్నట్లు అన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శంకర్ యాదవ్, మహేందర్ రెడ్డి, రాజ్ కుమార్, వీరిశెట్టి, కుమ్మరి సత్యనారాయణ, ప్రకాష్, సీఎం మల్లేష్, రవీందర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, రామారావు, నాగరాజు, చెన్నప్ప, గోవర్ధన్, మురళి మనోహర్, మాధవి, సాధన, స్రవంతి, చంపావతి, తదితరులు పాల్గొన్నారు.





## ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**పటాన్ చెరువిశాలభారతి :** ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని.. పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అర్హులైన ఫోటోగ్రాఫర్లకు లబ్ధి చేకూరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ యాదవ్, ఉపాధ్యక్షులు వీరన్న, ప్రతినిధులు పవన్, సునీల్, మైపాల్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, శంకర్, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.





## తోటి కార్మికునికి పాపన్న హస్తం అందించిన తోషిబా కార్మికులు

- కూతురి వైద్యం కోసం కార్మికుల ఆర్థిక చేయూత
- యూనియన్ అధ్యక్షులు మల్లికార్జున్ చేతుల మీదుగా రూ.7,02,374 చెక్కు అందజేత

**పటాన్ చెరువిశాలభారతి:** ఆపదలో ఉన్న తోటి కార్మికునికి తోషిబా పరిశ్రమ కార్మికులు ఆదుకున్నారు. మేమున్నామంటూ తోడుగా నిలబడి అపన్న హస్తం అందించారు. వివరాల్లోకి వెళితే మండలంలోని రుద్రారం శివారులో గల తోషిబా పరిశ్రమ యూనిట్ 11లో విధులు నిర్వహిస్తున్న కార్మికుడు కాప చిరంజీవి కూతురు జోసెలిన్ జాయ్(8) గత కొంతకాలంగా తలసేమియా వ్యాధితో బాధ పడుతుండడంతో నల్లగండ్లలోని అమెరికన్ ఒంకాలజి ఇన్స్టిట్యూట్ లో చూపిస్తున్నారు. కాగా వైద్యులు చికిత్స ఖర్చులు ఎక్కువా అవుతాయని చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కార్మికుని కుటుంబానికి తోషిబా యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో కార్మికులంతా ముందుకు వచ్చి 7,02,374 లక్షల రూపాయలు పోగు చేశారు. చేసిన ఆ డబ్బును శనివారం పరిశ్రమలో యూనియన్ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున్, జనరల్ సెక్రటరీ అర్. అనంతరావు, యూనియన్ నాయకుల సమక్షంలో చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కార్మికుడు చిరంజీవి మాట్లాడుతూ మా అమ్మాయి ఆపరేషన్ కోసం నాతోటి కార్మిక మిత్రులు ముందుకు వచ్చి ఇంత పెద్ద మొత్తం సహాయం అందించిన కార్మిక సంఘం నాయకులు, కార్మికులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ వైస్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాసరెడ్డి, తిరుపతి, కే.శ్రీనివాసరెడ్డి, పి. శ్రీధర్, కే.సత్యనారాయణ, కే.శ్రీనివాస్, ఎల్. కృష్ణయ్య, శ్రీనివాసరెడ్డి, తోషిబా యూనిట్లకు చెందిన యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## రైతన్నకు అండగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి :** కలుషిత జలాలు తాగి పశుసంపదను కోల్పోయిన రైతులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అండగా నిలిచారు.
అమీన్ పూర్ మండల పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన బిక్షపతి, రాజు అనే ఇద్దరు రైతులకు సంబంధించిన ఐదు బర్రెలు ఇటీవల గ్రామ పరిధిలోని ఆసానికుంటలో కలుషిత జలాలు తాగి మృత్యువాత పడ్డాయి. స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి.. ఘటనకు సంబంధించి కారకులైన సంభందిత పరిశ్రమ యజమానులతో చర్చించారు. ఈ మేరకు ఇద్దరు రైతులకు రెండు లక్షల 50 వేల రూపాయల నష్టపరిహారాన్ని అందించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## ఫోటో, వీడియో గ్రాఫర్లకు రూ.5 లక్షల ఉచిత ప్రమాద బీమా

**ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా గోదావరి అంజిరెడ్డి కానుక**

**పటాన్ చెరువిశాలభారతి :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శనివారం రామచంద్రాపురం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి ఫోటోగ్రాఫర్లరను ఘనంగా సన్మానించి...మెమొంటోలు అందజేశారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఫోటోగ్రాఫర్ కు రూ.5 లక్షల ప్రమాద బీమా ఉచితంగా అందజేయనున్నట్లు ఈ సందర్భంగా శ్రీమతి గోదావరి అంజిరెడ్డి ప్రకటించారు. ఈ సదావకాశాన్ని పటాన్ చెరు నియోజకవర్గం ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు అందరూ వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. మనిషి జీవన ప్రస్థానంలో మధుర జ్ఞాపకంగా నిలిచేవి ఫోటోలు అని....కరిగే కాలంలో చెదిరిపోని స్మృతులకు ప్రతిబింబాలు ఫోటోలు మాత్రమేనని అన్నారు. టెక్నాలజీ ఎంతగా అందుబాటులోకి వచ్చినా ఫోటోకు ఉన్న ప్రాముఖ్యత ఏ మాత్రం తగ్గలేదని పేర్కొన్నారు. లక్ష మాటల్లో చెప్పలేనిది భావాన్ని ఒక్క ఫోటోతో చెప్పవచ్చని, అది ఫోటోగ్రఫీకి ఉన్న గొప్పనతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సురేందర్, మల్లేష్, బసవమ్మ, గీత, ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు కృష్ణ యాదవ్, పెంటేష్, అఖిల్, ఆంజనేయులు, రియాజ్, ప్రవీణ్, వీరన్న, సతీష్, కిషన్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.





## కోలన్ బాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బస్సు పాసుల పంపిణీ

**మాజీ ఎంపిటిసి ఆరూరి రత్నం**

బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి: జిన్నారం మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మాజీ ఎంపిటిసి ఆరూరి రత్నం బొల్లారం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు సుమారు 600 మందికి ఉచితంగా బస్సు పాసులను ప్రధానోపాధ్యాయులు మంగీలాల్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ ఆదివారం సెలవు దినం కావడంతో ముందుగా శనివారం నాడు బస్సు పాసులు అందజేయడం జరిగిందని అన్నారు. బాల్ రెడ్డి పుట్టినరోజున ఆదివారం సేవా కార్యక్రమాలు చేయుటకు కేబీఆర్ యువసేన నాయకులు, కార్యకర్తలు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బీరప్ప యాదవ్, పలువురు ఉపాధ్యాయులు గాంధీనగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో వున్న వ్యక్తికి ఎన్ ఎంఆర్ ఆర్థిక సహాయం

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని పాత బస్తీకి చెందిన చాకలి శ్రీను అనే వ్యక్తి మెదడులో రక్తం గడ్డకట్టడంతో అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు శనివారం నాడు బాధితుడికి 10 వేల రూపాయలు అందజేశారు. ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ కి చాకలి శ్రీను కృతజ్ఞతలు తెలియజేశారు.




## బోడుప్పల్ లో కరెంట్ షాట్ ఒకరి పరిస్థితి విషమం

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో నూతన షాప్ బోర్డు కోసం వెల్డింగ్ చేస్తుండగా ట్రాన్స్ఫార్మర్ నుండి కరెంట్ షాక్ తగిలి ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. ఉపేందర్ (34) . సురేష్ (35) ఇద్దరినీ ఓ ప్రయివేట్ హాస్పటల్ కు తరలించగా. సురేష్ పరిస్థితి విషమంగా ఉండగా ఉపేందర్ కు గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.



# ఆశించినోళ్లందరికీ టికెట్లు ఇవ్వలేం..

- పార్టీ ప్రకటించిన అభ్యర్థిని గెలిపించాలి.
- మున్సిపల్ శాఖా మంత్రి కేటీఆర్.
- బీఆర్ఎస్‌లో చేరిన తలకొండపల్లి జడ్పీటీసీ, ఎంపీపీ.

**విశాల భారతి, ఆమనగల్లు :** ఒక నియోజకవర్గం లో చాలా మంది పార్టీ టికెట్ ఆశిస్తారని, కానీ అందరికీ టికెట్లు ఇవ్వలేమని, ఒకటే సీటు ఒకటే బీఫామ్ రావడంతో పార్టీ హైకమాండ్ నిలబెట్టిన అభ్యర్థిని గెలిపించేందుకు అందరూ సమన్వయంతో పని చేయాలని మున్సిపల్, ఐటీ శాఖా మంత్రి కేటీ రామారావు సూచించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు సేవా కార్యక్రమాలు అందిస్తున్న తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ శనివారం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రగతి భవన్ లో మంత్రులు కేటీఆర్, శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్, 22మంది సర్పంచులు, 10మంది ఎంపీటీసీలు, 11మంది డైరెక్టర్లతో పాటు సుమారు 200 మంది గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఆశలు విభేదాలను పక్కకు పెట్టి, అధిష్టానం నిర్ణయానికి అనుగుణంగా అందరు పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పి కొట్టాలని సూచించారు. తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మున్సిపల్ చైర్మన యడ్మా సత్యం, వెల్దండ జడ్పిటిసి విజితారెడ్డి, ఆమనగల్లు మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా డీసీసీబీ డైరెక్టర్ వెంకటేష్, వైస్ ఎంపీపీ అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# సీఎం సభకు ఏర్పాట్లు పూర్తి

- ప్రారంభాలకు సిద్ధమైన ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్స్
- ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి జగదీశ్ రెడ్డి
- కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులతో రివ్యూ

**సూర్యాపేట, విశాల భారతి :** సూర్యాపేట జిల్లా కేంద్రం లో నేడు జరుగబోయే సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సీఎం ప్రారంభించను న్న మెడికల్ కాలేజ్, ఎస్పీ ఆఫీస్ , ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ , మార్కెట్ యార్డ్ బిల్డింగ్స్ సర్వం సిద్ధమయ్యాయి. శరవేగంగా జరుగతున్న ఏర్పాట్లను మంత్రి జగదీశ్ రెడ్డి పర్యవేక్షించారు. సూర్యాపేట లోని తన క్యాంప్ ఆఫీస్‌లో కలెక్టర్, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులతో రివ్యూ నిర్వహించారు. సుందరీకరణ పనులను రేపటి లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. హెలిప్యాడ్ ,సీఎం వెళ్లే రహదారుల వెంట పటిష్ట బందోబస్తుతో పాటు ఇరువైపుల చెట్లను నాటాలని ఆదేశించారు. సభా ప్రాంగణం వద్ద పార్కింగ్, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్ల వంటి సౌకర్యాలను కల్పించాలని ఆదేశించారు.

**సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే కిషోర్, బాలమల్లు**

అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం జరిగే సభా ప్రాంగణ ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. శనివారం ఎమ్మెల్యే కిషోర్ కుమార్, టిఎస్ఐఎస్సి చైర్మన్ బాలమల్లు లు సభా ప్రాంగాణాన్ని పరిశీలించారు. సభా వేదికతో పాటు, ప్రజల గ్యాలరీ, పార్కింగ్, బందోబస్తు, వివిధ ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. వర్షం వచ్చినా సభ కు ఆటంకం లేకుండా వాటర్ ప్రూఫ్ వేదిక ను ఏర్పాటు చేస్తున్నారు.సభ కు తరలి వచ్చే లక్ష మంది కి పైగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ తెలిపారు.

**ముస్తాబైన సూర్యాపేట**

సీఎం పర్యటన నేపథ్యంలో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిద్దిద్దారు. పట్టణం మొత్తం ఎటు చూసినా గులాబీ మయంగా మారిపోయింది. రహదారులపై ఎక్కడా చూసిన గుంతలు లేకుండా రోడ్లకు టెంపరరీ రిపేర్లు చేశారు. సీఎం ప్రారంభించనున్న ప్రభుత్వ కార్యాలయాలకు కొత్తగా రోడ్లు ఏర్పాటు చేశారు.





# రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

**గరిడేపల్లి, విశాల భారతి :** ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టిన మరో లారీ డ్రైవర్ స్పాట్ లోనే చనిపోయాడు. స్థానిక ఎస్సై వివరాల ప్రకారం.. విజయవాడ కి చెందిన లారీ డ్రైవర్ మురళీ కృష్ణ రాయి లోడ్ లారీతో కల్వకుర్తి నుంచి బయలుదేరి హుజూర్ నగర్ వైపు వస్తున్నాడు. రాయిని గూడెం గ్రామ శివారులో ఎలాంటి సిగ్నల్ వేయకుండా రోడ్డు పక్కనే లారీని ఆపాడు. అదే సమయంలో రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం కలకొండ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ పులి పరమేశ్ (35) తన సర్ఫ్ లోడ్ లారీతో షాద్ నగర్ నుంచి బయలు దేరి హుజూర్ నగర్ వైపు వస్తున్నాడు. ఆగి ఉన్న లారీని గమనించని పరమేష్ వెనుక నుంచి ఢీ కొట్టాడు. దీంతో డ్రైవర్ పరమేష్ లారీలో ఇరుక్కొని స్పాట్‌లోనే చనిపోయాడు. మృతుడి కుమారుడు పులి ఆంజనేయులు కంప్లైంట్ మేరకు కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# కండ్ల కలక వస్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**డాక్టర్ టీ శ్రీనివాస్ ఎమ్మెస్ ఆప్తల్**

**ఆర్మూర్, విశాలభారతి:** కండ్ల కలక వస్తే అలసత్వం వహించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, ప్రస్తుతం వాతావరణం లోని మార్పుల వలన కండ్లకలక వస్తుంది కళ్ళు ఎర్రబడడం మరియు నీరుగారడం గొంతులో నొప్పి వీటన్నింటికీ వైరస్ కారణమని తెలిపారు, కలక ప్రతి సంవత్సరం వస్తుందని భయపడాల్సిన అవసరం లేదన్నారు, కండ్ల కలక నాలుగైదు రోజులు ఉంటుందని అన్నారు, కండ్ల కలక గాలి ద్వారా వ్యాపిస్తుంది కావున తగు జాగ్రత్తలు తీసుకొని అద్దాలు లాంటివి పెట్టుకుని దూరంగా ఉండాలని సూచించారు అదేవిధంగా డాక్టర్ను సంప్రదించి మందులు వాడితే తగ్గుతుందని తెలిపారు.



# శంకర్ శర్మ పై తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎం హుస్సేన్ ముజీబ్.**

**హైదరాబాద్,విశాల భారతి:** మహిళా ఉద్యోగులను వేధిస్తున్న శంకర్ వర్మ సూపర్డెంట్ పై తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎం హుస్సేన్ ముజీబ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సంఘం ఆధ్వర్యంలో శంకర్ వర్మపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రోడ్లు భవనాల శాఖ పర్యవేక్షక ఇంజనీరింగ్ కార్యాలయాన్ని ముట్టడించే ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ అసెంబ్లీ డివిజన్లో శంకర్ వర్మ కూర్చుంటూ మహిళా ఉద్యోగులతో అసభ్యముగా మాట్లాడుతూ వేధిస్తున్నాడని ఆరోపించారు. అంతేకాకుండా కార్యాలయ విషయాలలో తలదూర్చు సంబంధం లేని ఫైల్స్ లో మార్పులు చేర్పులు చేస్తూ అవకతవకలకు పాల్పడుతున్నారని తెలిపారు. వెంటనే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సంఘం కార్యాచరణ ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలతో పాటు ఉద్యోగులు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ప్రజాగర్జన సభను విజయవంతం చేద్దాం

**టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్.**



**షాద్ నగర్,విశాలభారతి:** ఈ నెల 26న చేవెళ్లలో నిర్వహించనున్న ప్రజాగర్జన సభను విజయవంతం చేద్దామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. శనివారం షాద్ నగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న సాయంత్రం 4గంటలకు చేవెళ్ల ప్రజాగర్జన సభ నిర్వహించనున్నట్లు, సభకు ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరవుతారన్నారని,ఈ బహిరంగసభలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను ఖర్గే విడుదల చేస్తారని తెలిపారు.ఖమ్మం సభలాగే చేవెళ్ల సభను విజయవంతం చేసేలా అందరం కృషి చేద్దామని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు.షాద్ నగర్ నియోజవర్గం నుండి కార్యకర్తలు భారీగా తరలి చేవెళ్ల సభను విజయవంతం చేయడం ద్వారా మన సత్తా చాటుదామన్నారు.



# ప్రభుత్వ విద్యా పరిరక్షణకై ఉద్యమిద్దాం

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్**

మేడిపల్లి,విశాలభారతి:తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వవిద్యా సంస్థలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు లేవు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుంది.2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీ అయిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంతవరకు అమలుచేయలేదు. ప్రభుత్వ యూనివర్సిటీలను పట్టించుకునే పరిస్థితిలో కెసిఆర్ లేరని, యూనివర్సిటీలకు నిధులు కేటాయించకుండా, టీచింగ్ , నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకుండా పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తున్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ,రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయలేదు. ప్రైవేట్ , కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని ప్రభుత్వమే రెడ్ కార్పెట్ వేసి ప్రోత్సహిస్తుందని పుట్ట లక్ష్మణ్ విమర్శించడం జరిగింది.ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు ఉమా మహేష్ మాట్లాడుతూ.. మేడ్చల్ జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలలు, సాంఘిక సంక్షేమ హాస్టల్ లో ఉన్న సమస్యలు వెలికి తీసి వాటి పరిష్కారానికి కృషి చేయాలనీ, బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించాలని తెలియజేయడం జరిగింది. అనంతరం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా నూతన నాయకత్వం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా, చిన్న బాబు, కార్యదర్శిగా ఎండీ అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్ ని ఎన్నుకోవడం జరిగింది. సమావేశంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ నాగ జ్యోతి, నాయకులు అరవింద్ , కార్తీక్, శశి , గణేష్ , సాయి తరుణ్ , శివ సాయి , వినయ్ , దుర్గ ప్రసాద్ , అజయ్ , చరణ్ , అనిల్ కుమార్ , చేతన్ పాల్గొన్నారు.



# ఎస్సై ఫలితాల్లో సత్తా చాటిన పేదింటి బిడ్డ

**గరిడేపల్లి, విశాల భారతి :** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో ఇటీవల వెలువడిన ఎస్సై ఫలితాల్లో ఓ పేదింటి బిడ్డ సత్తా చాటింది. ఈ సందర్భంగా ఎస్సైగా ఎంపికైన మల్లికంటి మౌనిక, తండ్రి శ్రీనివాస్ లను బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్ కుమార్ , మండల అధ్యక్షుడు అమరవరపు వెంకటేశ్వర్లు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పట్టుదల, ఏదైనా సాధించాలనే తపన ఉంటే పేదరికం అడ్డురాదని, సాధించలేనిదేమీ లేదని మౌనిక నిరూపించిందన్నారు. తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావడం అభినందనీయమని, ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దపంగ ఉపేందర్, నియోజకవర్గ ఇన్‌చార్జి కొండమిది నర్సింహా రావు, ఉపాధ్యక్షులు జీలకర్ర రామస్వామి, సోషల్ మీడియా గండమళ్ల వీరంజీ, బొజ్జా పవన్ కుమార్, అదూరి అజయ్ పాల్గొన్నారు.



# బిసి సంక్షేమ హాస్టల్ వార్డెన్ నీ సస్పెండ్ చేయండి

**ఆర్మూర్,విశాలభారతి:** ఆర్మూర్ పట్టణం లో ఉన్న బిసి గర్ల్స్ కాలేజ్ సంక్షేమ హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏరియా అధ్యక్షులు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి నిఖిల్ లు మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణ కేంద్రం లో గల బీసీ బాలికల వసతి గృహం కాలేజ్ హాస్టల్ లో ప్రభుత్వం ఇచ్చిన మెనూ నీ పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేయడం జరుగుతుందని, ఎవరైనా మెనూ ప్రకారం బొజనం పెట్టాలని అడిగితే ఎంత చెప్పిన వినకుండా నాకు నచ్చిన విధంగానే పెట్టుత అనే విధంగా మాట్లాడడం జరుగుతుంది. విద్యార్థినులకు ఫోన్ ద్వారా ఇబ్బందులు పడుతారు అని చెప్పిన కాలేజ్ లో వారి విద్యకు సంబంధించిన వాటిని హాస్టల్ కంప్యూటర్ ద్వారా పరిష్కరించండి అని విన్నపించిన ఆ విశయన్ని పరిగణలోకి తీసుకోకుండా విద్యార్థులకు సెల్ ఫోన్లు వాడటానికి పర్మిషన్ ఇస్తు వారి భవిష్యత్తు పాడు చేస్తున్న వార్డెన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా వార్డెన్ హాస్టల్ సమయం పాటించకుండా తనకు నచ్చిన టైం లో రావడం ఇష్టం ఉన్నప్పుడు వెళ్లడం జరుగుతుందని , ఏ రోజు కూడా పూర్తిగా తను హాస్టల్లో ఉండదని వారు తెలియజేశారు , బాలికల వసతి గృహం లో బయటి వ్యక్తిలు, అబ్బాయిలు కూడా వస్తున్న అక్కడ సిబ్బంది, వార్డెన్ ఎం చేస్తున్నారు అని ప్రశ్నించారు, విద్యార్థులు ఏదైనా సమస్యల గురించి చెప్పిన , ఎవరికైనా చెప్పుకుందాం అంటే చెప్పిన వారిని భయపెట్టిన సందర్భాలు ఉన్నాయని ఆ విద్యార్థులు భయపడి హాస్టల్ నుండి వెళ్లిపోయిన సందర్భలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు, కావున ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మేడం ను సస్పెండ్ చేయాలని వరు డిమాండ్ చేశారు. ఈ విశయం పై ఉన్నత అధికారులను కూడా కలిసి పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు నవీన్ నాయకులు నితిన్, అరవింద్ ,మహిపాల్, తదితరులు పాల్గొన్నారు



# గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ

**స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి.**

**షాద్ నగర్,విశాలభారతి:** గిరిజన సంస్కృతికి, సంప్రదాయాలకు తీజ్ పండుగ ప్రతీక అని ,ఆధునిక ప్రపంచంలోనూ తమ సంప్రదాయాలను కాపాడుకుంటూ ప్రతి ఏటా తీజ్ ఉత్సవాలను జరుపుకోవడం గొప్పవిషయమని స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్, కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. శనివారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం పుట్టోనిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని కంకరాళ్ళ తండాలో నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 50 సంవత్సరాల ఆనవాయితీని కొనసాగిస్తూ నిర్వహిస్తున్న తీజ్ ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.తీజ్ ఒక ప్రత్యేకమైన పండుగని ఒకవిధంగా బంజారాల బతుకమ్మ తీజ్ పండుగ అని చెప్పవచ్చన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ జగన్ నాయక్, రాజు నాయక్, రవి నాయక్, రమేష్ నాయక్, తండావాసులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

- ఔట్ సోర్సింగ్ అధ్యక్షుడు డి సతీష్ కుమార్.
- మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన సిబ్బంది.

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందిని ప్రభుత్వంలో విలీనం చేసి పర్మినెంట్ చేయాలని కార్పోరేషన్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది అధ్యక్షుడు డి సతీష్ కుమార్ అన్నారు.శనివారం బోడుప్పల్ నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి కి ఔట్ సోర్సింగ్ కమిటీ ఆద్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎలాంటి ప్రతిష్టాత్మిక పనులు చేపట్టిన మున్సిపల్ ఉద్యోగుల సేవలు ముందుంటారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లు, ఆర్టీసీ ఉద్యోగులు,విఆర్ఓ లు,విఆర్ఏ లను ప్రభుత్వ ఉద్యోగ భద్రత కల్పిస్తూ మున్సిపల్ సిబ్బంది పట్ల మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారు.కార్పోరేషన్ లో వివిధ విభాగాలలో పౌరుగు సేవలపై పని చేస్తున స్వీపర్లు, కామాటీలు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు , ఎలక్ట్రీషియన్లు, పంప్ ఆపరేటర్లు, సూపర్ వైజర్లు, అటెండర్లు సంవత్సరాల నుండి చాలీ చాలని జీతాలతో బతుకీడుస్తున్నామన్నారు. పెరుగుతున్న ఖర్చులను భరించలేక కుటుంబాలను పోషించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.ముఖ్య మంత్రి కేసీఆర్ ,మంత్రి కేటీఆర్

చొరవ తీసుకొని మున్సిపల్ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి టి కుమార్ గౌడ్,గౌరవ సలహాదారులు యు అంజయ్య,ముఖ్య సలహాదారులు ఎం సాయి రెడ్డి,ఎం శ్యాంసుందర్ రెడ్డి,గౌరవ అధ్యక్షుడు ఎం బాలనర్సింహ్మా,ఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్,మల్లారెడ్డి,సిహెచ్ జ్ఞానేశ్వర్,కోశాదికారి కె శేఖర్,సహాయ కోశాధికారి వై అశోక్,ప్రచార కార్యదర్శులు జి జైహింద్,కె రాజేందర్,ఆర్ నాగేందర్,సిహెచ్ వినోద్,ప్రచార సమన్వయ కర్త కె ప్రసాద్,ప్రచార కన్వీనర్లు రాజేష్, హరి భూషణ్,సంయుక్త కార్యదర్శి ఎల్ రాజేష్‌నాయక్,సభ్యులు జె మహిపాల్,ఎన్ రాజ్ కుమార్,ఎం అనిల్ కుమార్,సిహెచ్ రాఘవరెడ్డి,మురళి,సుధాకర్,సిహెచ్చం కర్,జి బాబు, మహేందర్,డి శివ కోటేశ్వర్లు,యు మల్లేష్,యు కరుణాకర్,ఆర్ నవీన్,జి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# రంజుగా 'కల్వకుర్తి రాజకీయం'

- అధికార బీఆర్ఎస్‌లో పోటాపోటీగా ప్రయత్నాలు
- కాంగ్రెస్ టికెట్ వంశీచంద్‌కా..? సుంకిరెడ్డికా?
- మరోసారి బీజేపీ నుంచి ఆచారికే ఛాన్స్.
- కొత్త నాయకత్వం కోరుకుంటున్న ప్రజలు


గోలి శ్రీనివాస్ రెడ్డి


కసిరెడ్డి నారాయణ రెడ్డి


గుర్కా జైపాల్ యాదవ్


సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి


వంశీ చంద్ రెడ్డి


బాలాజీ సింగ్


ఉప్పల వెంకటేష్


తల్లోజు ఆచారి


ఎడ్మ సత్యం

**విశాల భారతి, ఆమనగల్లు:** రాష్ట్రంలో ముందస్తు ఎన్నికల వాతావరణం కనిపిస్తుండడంతో కల్వకుర్తి నియోజకవర్గంలో రాజకీయ నాయకులు అలర్ట్ అవుతున్నారు. గత ఎన్నికలకు భిన్నంగా కల్వకుర్తి ఎన్నికలు జరగనున్నాయి. బీఆర్ఎస్ , కాంగ్రెస్, బీజేపీ పార్టీల మధ్య ప్రధాన పోటీ ఉండగా, ఈ సారి చతుర్ముఖ పోటీ ఖాయమని తెలుస్తోంది. వివిధ పార్టీల టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులు మంతనాలు కొనసాగిస్తున్నారు.

**కాంగ్రెస్ లోనూ పోటాపోటీ..**

ప్రస్తుతం నియోజకవర్గంలో కాంగ్రెస్ సైలెంట్ గా ఉన్నప్పటికి బలమైన క్యాడర్ ఉండడంతో వ్యాపారవేత్తలు టికెట్ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి నియోజకవర్గంలో పర్యటించనప్పటికి టికెట్ నాదే అనే ధీమాలో ఉన్నారు.

**బీజేపీ నుంచి ఆచారికే ఛాన్స్..**

బీజేపీ పార్టీలో 30సంవత్సరాలనుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తూ, నిరుత్సాహపడుతున్న తల్లోజు ఆచారికి అధిష్టానం మరో అవకాశం... కల్వకుర్తి అసెంబ్లీ సీటు బీజేపీ ఖాతాలో వేసుకోవాలని పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు.

**సుంకిరెడ్డి వైపు యువత చూపు**

ఐక్యత ఫౌండేషన్ పేరుతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వైపు యువత ఆకర్షితులవుతున్నారు. పలు గ్రామాలలో ఫౌండేషన్ ద్వారా అభివృద్ధి పనులు సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తుండడంతో అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు రాఘవేందర్ రెడ్డి కి ఆకర్షితులై, అతను నాయకత్వంలో పని చేయుటకు సిద్ధమవుతున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుటకు రాఘవేందర్ రెడ్డి మంతనాలు కొనసాగిస్తున్నారు.

**ఉప్పల వెంకటేశ్ ప్రయత్నం**

తలకొండపల్లి ప్రజాప్రతినిధి కాంగ్రెస్ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసి, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు సై అంటున్నారు. నియోజకవర్గంలో ఆర్థిక సహాయాలు, చదువుకు ప్రోత్సాహం, విద్యార్థులకు కిట్లతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇంతకముందు ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు కాకుండా, కొత్త లీడర్‌కు పట్టం కట్టాలని ప్రజలు చర్చించుకుంటున్నారు. 30 ఏండ్ల నుంచి నియోజకవర్గంలో రాజకీయ నాయకులు మారడంలేదని,ఈ సారి కొత్త అభ్యర్థులు పోటీకి సై అనడంతో జనాలు దృష్టి వారిపై పడింది.యువనాయకులకు పట్టం కట్టి రాష్ట్ర రాజకీయాల్లో నిలవాలని యువత, మహిళలు, రైతులు అభిప్రాయపడుతున్నారు.

## కల్వకుర్తి 'కారు స్టీరింగ్'ఎవరికో?

కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి తీవ్రమైన పోటీ నెలకొంది. సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ను కాదని తమకే టికెట్ వస్తుందని ఎవరి ధీమాలో వారు ఉన్నారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సుదీర్ఘ అనుభవం ఉన్నా.. నాలుగోసారి బీఆర్ఎస్ టికెట్ పై సస్పెన్స్ నెలకొంది. అయినా ఆయన నియోజకవర్గ అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. టికెట్ తనకే వస్తుందని జైపాల్ యాదవ్ వర్గం ప్రచారం చేసుకుంటుంది. అయితే పార్టీ హైకమాండ్ కూడా జైపాల్ యాదవ్ వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డికి నియోజకవర్గంలో అనుచర వర్గం ఉండడంతో పాటు, మంత్రి కేటీఆర్ తో సన్నిహిత సంబంధాలు ఉండడంతో ఆయనకే టికెట్ పక్కా అని తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమకారులు బాలాజీ సింగ్, గోలి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. గోలి శ్రీనివాస్ రెడ్డి ముందస్తుగా గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ఈ సారి బ్యాలెట్ పేపర్ లో తమ పేరు ఉండడం ఖాయం అంటున్నారు. మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి తనయుడు ఎడ్మ సత్యం చాపకింద నీరుల ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఏపీ సీఎం వైస్ జగన్ తో సన్నిహిత సంబంధాలు ఉండడంతో కేసీఆర్ తనకే టికెట్ ఇస్తారనే ధీమాలో ఉన్నారు.



# బీఆర్ఎస్ హ్యాట్రిక్ విన్ ఖాయం

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**
**బీఆర్ఎస్‌లో చేరిన పలువురు**

**కోదాడ, విశాల భారతి:**
వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విన్ ఖాయమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మునగాల మండలం నరసింహులగూడెం మాజీ సర్పంచ్ నందిపాటి వెంకయ్య తో పాటు 30 కుటుంబాలు, అనంతగిరి మండల కేంద్రానికి చెందిన 50 మంది ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. దేశంలో వినూత్న సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న ఒకే ఒక సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణలో 2014 కు ముందు ఆకలి చావులు ఉండేవని, కేసీఆర్ పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారన్నారు. నేటికీ బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఆకలి చావులు నమోదవుతున్నాయన్నారు. కేసీఆర్ ప్రధాని కావాలని యావత్ భారత ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ముందుకెళ్లాలని కోరారు. కొప్పుల వీరయ్య, పిడమర్తి శ్రీను, షేక్ సైదులు, బండి గోపి, చింతల మహేందర్, షేక్ కమల్, షేక్ చిన్న కమాల్, ఫిరంబి ఉన్నారు. పార్టీ మునగాల మండల అధ్యక్షుడు తొగరు రమేశ్, అనంతగిరి సర్పంచ్ వేనెపల్లి వెంకటయ్య, మాజీ సర్పంచ్ వీరయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు చార్లెస్, లీడర్లు సుందర్ రావు, వల్లపు శీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు అండగా నిలుస్తా

**కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి**

**రాయపర్తి , విశాల భారతి :** చదువుకు పేదరికం అడ్డు రాకూడదనే ఉద్దేశ్యంతో, ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు తన వంతు సాయమందిస్తానని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి చెప్పారు. పెర్కవీడు గ్రామంలోని కొండా హర్షిణి అనే పేద విద్యార్థిని టెన్త్ క్లాస్‌లో జిల్లా స్థాయిలో 3వ ర్యాంకు సాధించింది. పై చదువులు చదివే ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతోంది. విషయం తెలుసుకున్న ఝాన్సీరెడ్డి ఆమె పాలిటెక్నిక్ చదువు కోసం.. ఫస్ట్ ఇయర్ గానూ ఫీజు రూ. 88 వేల చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు అందించింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ హామ్య నాయక్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పుల్లూరు దామోదర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తీగల సాయిలు, బీసీ సెల్ అధ్యక్షుడు షాపురం సాయిలు, ఆకారపు ఎల్లయ్య, మేడి వెంకన్న దురిశెట్టి రజనీకాంత్ పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**భీమ్‌గల్ తహశీల్దార్ వెంకటరమణ**

**బాల్కొండ,విశాలభారతి:** ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని భీమ్‌గల్ తహశీల్దార్ వెంకటరమణ అన్నారు. శనివారం బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ పట్టణంలోని కృషి పబ్లిక్ స్కూల్ నుండి బస్టాండ్ వరకు 5కే రన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని తెలిపారు.ఈ సందర్భంగా బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించి ఓటు హక్కుపై ప్రమాణస్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై హరిబాబు,డిప్యూటీ తహశీల్దార్ రాజశేఖర్,ఆర్ఐ ధనుంజయ్ మోప్మా ఆర్పీలు,అంగన్వాడీ టీచర్లు నాయకులు పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధి కోసమే పార్టీ మార్పు

**బీఆర్ఎస్ నాయకుడు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి, విశాల భారతి :** జిల్లా అభివృద్ధి కోసమే పార్టీ మారానని బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత శనివారం మొదటిసారిగా ఆయన జిల్లా కేంద్రానికి వచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆదివారం సూర్యాపేట జిల్లాలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ బిల్డింగ్, మార్కెట్ యార్డ్, బీఆర్ ఎస్ పార్టీ ఆఫీస్‌తో పాటు డీపీపీ ఆఫీస్, అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలకు సీఎం కేసీఆర్ వస్తున్న సందర్భంగా నిర్వహించే సభకు యాదాద్రి జిల్లా నుంచి వేలాదిమందిని తరలిస్తున్నామని చెప్పారు. ఇటీవల భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. తాను రాజకీయాల్లోకి వచ్చి అక్రమంగా డబ్బు సంపాదించుకోలేదన్నారు. వ్యాపారంలో ఎదిగిన తర్వాతనే ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. మూసీ పరీవాహక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు సీఎం రూ. 4 వేల కోట్ల స్పెషల్ ఫండ్స్ కేటాయించినందుకు ఈ జిల్లా ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, పట్టణ అధ్యక్షుడు కిరణ్ కుమార్ , వలిగొండ ఎంపీపీ నూతి రమేష్, కౌన్సిలర్ గోమరి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

**రంగారెడ్డి జిల్లా బిజెపి సాంస్కృతిక శాఖ కోకన్వీనర్ కరెడ్ల నరేందర్ రెడ్డి.**



**షాద్ నగర్,విశాలభారతి:** రోజుకో హామీ ఇస్తూ ప్రజలను మభ్యపెట్టి మోసం చేయాలని చూస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని రంగారెడ్డి జిల్లా బిజెపి సాంస్కృతిక శాఖ కోకన్వీనర్ కరెడ్ల నరేందర్ రెడ్డి అన్నారు.రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపుమేరకు శనివారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం సంతాపూర్ గ్రామంలో పల్లెబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.గ్రామంలో ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రజలకు వివరించి అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. రాష్ట్రప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలైన కొత్త రేషన్ కార్డ్స్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వంటి ఎన్నో పథకాలు ప్రజలకు అందజేయడంలో విఫలమైందని, మళ్ళీ ఎన్నికలు వస్తుండటంతో కొత్త పథకాల పేరిట మళ్ళీ మోసం చేయాలని చూస్తుందన్నారు.ఈకార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహా యాదవ్, నాయకులు శివానంద్, దుర్గం మహేష్, మద్దు రాజలింగం, నాగుల నాగరాజు, గాండ్ల సాయిప్రసాద్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఆపదొస్తే నేనున్నాంటున్న పిల్లుట్ల రఘు

- సేవా కార్యక్రమాలతో దూసుకెళ్తున్న వైనం
- గుండ్లపల్లి గ్రామ ప్రజలకు అండగా నిలిచిన రఘు
- స్థానిక ఎమ్మెల్యే స్వంత గ్రామానికి చెందిన మహిళకు ఆర్థిక సహాయం
- మడేలయ్య దేవాలయానికి లక్ష రూపాయల విరాళం





**హుజూర్ నగర్,విశాలభారతి:** ఆపదొస్తే నేనున్నానంటూ హుజూర్ నగర్ నియోజకవర్గం ప్రజల గుండెల్లో ఆశాదీపంలా మారాడు పిల్లుట్ల రఘు. మఠంపల్లి మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన నాగమణి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పిల్లుట్ల రఘు గుండ్ల పల్లి గ్రామానికి వెళ్లి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ ఎమ్మెల్యే స్వంత గ్రామంలో సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని నాకు ఏ పదవి లేకున్నా ప్రజలందరికీ అందుబాటులో ఉన్నానని రాబోయే రోజుల్లో ఒక్క అవకాశం ఇచ్చి చూడండి పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా పరిపాలన చేసి ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ప్రతి గ్రామం తిరుగుతూ మీ సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం రఘునాథ పాలెం గ్రామంలో రజక సంఘం అధ్వర్యంలో మడేలయ్య దేవాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పిల్లుట్ల రఘు హాజరయ్యారు. అనంతరం రఘు మాట్లాడుతూ మడేలయ్య దేవాలయానికి నా వంతు సహకారంగా 1లక్ష రూపాయలు అందించానని రాబోయే రోజుల్లో మరింత సహకారం అందిస్తానని అన్నారు. మీ అందరూ ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని అన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, దేవాలయం కమిటీ మరియు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న వ్యవసాయ మేళా

**మునగాల ,విశాల భారతి:** మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ సమీపంలో ఉన్న అగ్రినెస్ట్ ఆఫీస్ ఆవరణలో ఆ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వ్యవసాయ మేళా ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా సూర్యాపేట, ఖమ్మం జిల్లాలకు చెందిన పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు వ్యవసాయ రంగంలో పలు పద్ధతులు, సాగులో మెలకువలు, వ్యవసాయ యాంత్రీకరణ, సేంద్రియ వ్యవసాయంపై నిర్వహించిన ప్రదర్శనలు చూపరులను ఆలోచింపజేశాయి. ఈ సందర్భంగా హైదరాబాద్ కు చెందిన అగ్రిఘర్ ఫౌండర్ సౌమిని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగంలో కొత్త ఆవిష్కరణలు వెలుగులోకి తీసుకురావడం ఇలాంటి కార్యక్రమాలతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను ఆమె అభినందించారు. అనంతరం వ్యవసాయ ప్రదర్శనల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రినెస్ట్ ఫౌండర్ తన్నీరు సురేశ్, డైరెక్టర్ తన్నీరు కీర్తి, రామ్ రెడ్డి, కోటేశ్వరరావు, గోపి, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలో చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.



# రేపు బీసీలకు ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ

**మణుగూరు, విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో ఈ నెల 21న నియోజకవర్గంలోని 300 మంది లబ్ధిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వవిప్ రేగ కాంతారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినూత్న పథకాలతో బీసీల జీవితాల్లో రాష్ట్ర ప్రభుత్వం వెలుగులు నింపుతోందన్నారు. కులవృత్తులకు పూర్వవైభవం తీసుకువచ్చేలా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కులవృత్తులు చేసుకునేవారిని ఆర్థికంగా ఆదుకునేందుకు సీఎం పూర్తి సబ్సిడీతో రూ. 1లక్ష సాయం అందిస్తున్నారన్నారు. పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్న బీఆర్ ఎస్ పార్టీని ఆదరించాలని ఆయన కోరారు.



# ఎంపీ అర్వింద్ పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**ఆర్మూర్,విశాలభారతి:** నిజామాబాద్ ఎంపీ పై వినయ్ కుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు సరికాదని బిజెపి యువ నాయకులు పురుషోత్తం రెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి గా పనిచేసి ఏం అభివృద్ధి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు అదేవిధంగా వినయ్ కుమార్ రెడ్డి వేరే పార్టీలో చేరితే బిజెపి నాయకులు 20 వేల మంది కార్యకర్తలు తన వెంట ఉన్నారని తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని తెలిపారు బిజెపి పార్టీ పట్ల వినయ విధేయత ఉన్న ప్రతి కార్యకర్త దేశం కోసం పనిచేయాలని సూచించారు, తప్పుడు మాటలు మానుకోకపోతే ప్రజలే గుణపాఠం చెప్తారని తెలిపారు.

# మైనార్టీలకు అరకొరగా ఆర్థిక సాయం



**భద్రాద్రి కొత్తగూడెం, విశాల భారతి :** మైనారిటీ నిరుద్యోగ యువతకు అందించే రుణాలను అరకొరగా పంపిణీ చేశారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ వెల్ఫేర్ యూనియన్ ప్రెసిడెంట్ ఎండీ. యాకూబ్ పాషా శనివారం ఒక ప్రకటనలో అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ఏడాది డిసెంబర్ లో జిల్లా వ్యాప్తంగా 3,377 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా అందులో కేవలం 140 మందికి మాత్రమే రూ.1 లక్ష సాయం అందించారన్నారు. జిల్లాలో 23 మండలాలకు చెందిన నిరుద్యోగ పేద మైనారిటీలు రుణాల కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోగా, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, దుమ్ముగూడెం, టేకులపల్లి మండలాలకు చెందిన మైనారిటీలకు ఒక్కరికి కూడా రుణాలను అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మండలాలకు చెందిన మైనారిటీల పట్ల అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నారని మండిపడ్డారు. అర్హత లేని వారికి కూడా జిల్లాలో రుణాలు మంజూరు చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు అన్ని మండలాలకు చెందిన అర్హులైన పేద మైనార్టీలకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



## నూతన కంటి ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి

**సూర్యాపేట, విశాల భారతి :** సూర్యాపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్లోబల్ ఆప్టికల్ హాస్పిటల్ ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలతో ఆస్పత్రిని నెలకొల్పడం అభినందనీయమన్నారు. మంత్రితో పాటు రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ మరియు సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ ,బీఆర్ఎస్ లీడర్లు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వీధి వ్యాపారులకు గొడుగులు అందజేత

**చిట్యాల, విశాల భారతి:** మున్సిపాలిటీ కేంద్రంలో వీధి వ్యాపారులు వర్షాలకు తడుస్తూ అనారోగ్యానికి గురవుతూ వ్యాపారాలు చేసుకోలేక పోతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శేపూరి రవీందర్ గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ వీధి వ్యాపారులను కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ బ్యాంకుల ద్వారా లోన్లు ఇచ్చి ఆదుకున్నారన్నారు. అందుకే దేశంలో మరోసారి మోడీ పాలన తెచ్చుకుందామని పిలుపునిచ్చారు. బీజేపీ లీడర్లు చికిలంమెట్ల అశోక్, మాస శ్రీనివాస్, పల్లె వెంకన్న, జయారపు రామకృష్ణ, గుండాల నరేశ్‌గౌడ్, పురం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ తండ్రి మృతదేహానికి నివాళి

**కేతపల్లి, విశాలభారతి :** కేతపల్లి మండలం చెరుకుపల్లి గ్రామ సర్పంచ్ ప్రసాద్ తండ్రి చిన్న బోస్కా రాములు చనిపోవడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వేదాసు శ్రీధర్, రాములు మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వేదాసు శ్రీధర్ వెంట రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గాజుల సుకన్య, కేతపల్లి మండలం ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, కేతపల్లి మండల సింగిల్ విండో చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి, ఓబీసీ సెల్, నకిరేకల్ మండల అధ్యక్షుడు గుణగంటి రాజు గౌడ్ తదితరులున్నారు.






## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**సూర్యాపేట,విశాలభారతి:** సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తగుళ్ల జనార్ధన్ యాదవ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిరసన తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత మంత్రి గుంటకండ్ల జగదీశ్రెడ్డి మెడికల్ కాలేజీ తీసుకొచ్చారు కానీ పేద విద్యార్థులకు అందుబాటులో ఉండే డిగ్రీ కాలేజీ తీసుకరాకపోవడం శోచనీయమన్నారు. మహిళలకు ప్రత్యేకంగా మహిళా డిగ్రీ కళాశాలను కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. కమిషన్లు వచ్చే పనులు మాత్రమే చేయిస్తున్నారని, పేద విద్యార్థుల గురించి ఏ రాజకీయ నాయకుడు పట్టించుకోవడం లేదన్నారు. రేపు జరిగే మీటింగ్లో డిగ్రీ కాలేజ్ డిక్లరేషన్ చేయలని లేని యెడల సీఎం కేసీఆర్ సభను అడ్డుకుంటామని హెచ్చరించారు. బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలోజు మహేష్, సాగర్ల అశోక్, లింగంపల్లి మధుకర్, దుబాని మల్లేష్ పాల్గొన్నారు.

## గోల్కొండను పాలించిన యోధుడు సర్వాయి పాపన్న

**భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి**

**యాదాద్రి భువనగిరి, విశాల భారతి:** సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా భువనగిరి మండలం హన్మపూర్ గ్రామంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి , పంజాల జైహింద్ గౌడ్ రామాంజనేయ గౌడ్ ,కుడుకుల నగేశ్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో కొత్తగా నిర్మించిన గౌడ సంఘం భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాపన్నగౌడ్ జనగామ జిల్లా రఘునాథ పాలెం మండలం ఖిలాషా పూర్ గ్రామంలో జన్మించాడన్నారు. చిన్నప్పుడే తండ్రి చనిపోవడంతో తల్లి పెంపకంలో పెరిగిన ఆయన కులవృత్తిని చేస్తూ అప్పటి ముస్లిం నవాబుల దురాగతాలను ఎండగడుతూ గెరిల్లా సైన్యాన్ని నిర్మించి మొగలు సైన్యాన్ని గడ గడ లాడించిన వీరుడని కొనియాడారు. గోల్కొండను ఏలిన యోధుడన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సర్దార్ పాపన్నగౌడ్ జయంతిని , వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం గర్వకారణం అన్నారు. పంజాల జైహింద్ గౌడ్, శ్రావణ్ కుమార్ గౌడ్, లోకేష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పంజాల రామాంజనేయ గౌడ్, జడ్పీ ఫ్లోర్ లీడర్ నగేష్ ,విజయ్ మనోహర్రావు , శంకర్ గౌడ్ పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

**హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్**







**హనుమకొండ , విశాల భారతి:** ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం అని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం జేఎన్ఎస్ గ్రౌండ్స్ లో ఓటుహక్కు, ఓటరు నమోదుపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన 5కే రన్ కార్యక్రమాన్ని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, బల్దియా కమిషనర్ రిజ్వాన్ బాషా తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.

స్టేడియం నుంచి ఉదయం 6:00 గంటలకు ప్రారంభమైన 5కే రన్ అంబేద్కర్ విగ్రహం, వరంగల్ కలెక్టరేట్ మీదుగా హనుమకొండ కలెక్టరేట్ వరకు కొనసాగింది. ఓటు హక్కు ప్రాధాన్యత, 18ఏళ్లు నిండిన వారంతా ఓటర్లుగా నమోదు కావడం, ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం తదితర అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో పాటు వీవీప్యాట్స్ ఏర్పాటు చేసి ఓటు ఏ విధంగా వేయవచ్చో అవగాహన కల్పించారు. ఈ 5కె రన్‌లో ఉద్యోగులు, యువతీ యువకులు, కాలేజీ విద్యార్థులు, స్పోర్ట్స్, వాకర్స్ అసోసియేషన్ల సభ్యులు, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొని సక్సెస్ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. ఓటరు నమోదుకు ఆన్ లైన్ ద్వారా గాని ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియను వివరించే పాంప్లెంట్లను పంచి ప్రచారం చేసినట్లు తెలిపారు. వచ్చే అక్టోబరు ఒకటి నాటికి 18 ఏండ్లు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, ఎవరైనా ఓటు నమోదు చేసుకోని వారు ఉంటే ఇప్పుడు నమోదు చేసుకోవాలని, ఓటరుగా నమోదు కావడం మన బాధ్యత అని అన్నారు. రెండవ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో ఫారమ్ 6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు, ఫారమ్ 8 ద్వారా ఓటరు మార్పులు చేసుకోవచ్చునని, కళాశాలల యాజమాన్యాలు 18 ఏండ్లు నిండిన విద్యార్థినీ విద్యార్థులకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటరు చైతన్యంపై ప్రతి వారం ఒక కొత్త ప్రచార కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ నేను తప్పక ఓటు వేస్తాను 'ఐ ఓట్ ఫర్ ష్యూర్' అది నా బాధ్యత అని నిర్ణయించుకోవాలని, గతంలో తక్కువ ఓటింగ్ జరిగిన ప్రాంతాలలో ఓటింగ్ శాతం పెరిగేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్ కుమార్, జిల్లా స్పోర్ట్స్ అధికారి అశోక్, భారీ సంఖ్య లో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బుల్లెట్ కన్నా.. బ్యాలెట్ మిన్న

**డిప్యూటీ తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్**

**తుంగతుర్తి , విశాలభారతి :** ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు వజ్రాయుధం లాంటిదని ,దేశాభివృద్ధి కోసం నిస్వార్థంగా పని చేసేవారిని ఎన్నుకోవడానికి ఓటు ఒక చక్కటి మార్గంగా పని చేస్తుందని తుంగతుర్తి నాయబ్ తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్ అన్నారు.శనివారం ఓటు హక్కు ఓటరుగా నమోదుపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో విద్యార్థులతో కలిసి 5కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓటు హక్కును పొందడానికి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ అర్హులేనని, అర్హులైన వారు ఓటు హక్కు పొందడానికి ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుంచి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు.యువత సకాలంలో ఓటు హక్కు పొందితే దీనికి మరింత సార్థకత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,ఎంఈవో బోయినీ లింగయ్య, ఆర్ఐలు రవీందర్ రెడ్డి, మహమూద్ అలీ, తుంగతుర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య, బివి నాయక్, మహేష్, సుభాషిని, మహేందర్, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## రజకుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**నకిరేకల్, విశాల భారతి :** రజకుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మున్సిపల్ కేంద్రంలో రూ.2 కోట్లతో నిర్మించనున్న దోబీ ఘాట్ నిర్మాణానికి భువనగిరి ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర నాయక్ లతో కలిసి శనివారం శంకుస్థాన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని కుల వృత్తులను కాపాడేందుకు సీఎం కేసీఆర్ ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రజకులకు 250 యూనిట్ల వరకు ఫ్రీగా విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. సీఎం కేసీఆర్ రజకులకు హైదరాబాద్ లో 3ఎకరాల స్థలం ఇచ్చి వారి ఆత్మగౌరం నిలబెట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ ఉమారాణి కృష్ణమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రదీప్ రెడ్డి, బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ సైదిరెడ్డి, నాయకులు రాచకొండ శ్రవణ్, రాచకొండ వెంకన్న, పెండెం సదానందం గణేశ్, సోమ యాదగిరి, రజక సంఘం లీడర్లు పగిళ్ల వెంకన్న, యాసారపు శ్రీను, చెరుకు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల మండలానికి 2 హెల్త్ సబ్ సెంటర్లు మంజూరు**

నకిరేకల్ నియోజకవర్గంలో మరో రెండు హెల్త్ సబ్ సెంటర్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి, తాళ్ల వెల్లెంల గ్రామాల్లో సబ్ సెంటర్ల భవన నిర్మాణాలకు రూ. 20 లక్షల చొప్పున మొత్తం రూ. 40 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. నిధులు మంజూరు చేసిన హెల్త్ మినిష్టర్ హరీశ్‌రావు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.



## 50వేల ఓట్ల మెజార్టీ లక్ష్యంగా పనిచేయాలి

- **బూత్ కమిటీల ఇంచార్జ్ ల నియామకం**
- **ఆర్మూర్ నియోజకవర్గంలో పలు గ్రామాల్లో గొడుగులు పంపిణీ**

**ఆర్మూర్, విశాలభారతి:** ఆర్మూర్ నియోజకవర్గంలో ఆర్మూర్ ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ నిజామాబాద్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి వచ్చే ఎన్నికలలో 50 వేల ఓట్ల మెజారిటీ తో గెలిపించాలని కోరారు. నందిపేట్ మండలంలోని వెల్మల్, కంఠం, నికాల్పూర్ గ్రామాలలో గొడుగులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి, వైస్ ఎంపీపీ దేవేందర్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెల్మల్ రాజన్న మాట్లాడుతూ 5000 వేల ఓట్లకు గాను ప్రతి 60 మందికి ఒక ఇన్చార్జిని నియమించారు రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యే జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలుపే దిశగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బారాస పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు సుస్థిరమైన పాలన

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**



**విశాల భారతి, ఆమనగల్లు :** కాంగ్రెస్ పాలనతోనే పేదలకు సుస్థిర సంక్షేమ పాలనను అందుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. 'గడప గడపకి కాంగ్రెస్' కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దుడ్డు కృష్ణ, ఉప్పల రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్యలతో పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులతో కలిసి పార్టీ బలోపేతంపై చర్చించారు . అనంతరం అయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల బీజేపీ, బీఆర్ఎస్ అరాచక పాలనలో ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. రాష్ట్రంలో కేసీఆర్, కేంద్రంలో నరేంద్రమోడీ నియంత పాలనను సాగిస్తున్నారని మండిపడ్డారు. ఈ రెండు ప్రభుత్వాలు మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి కి నోచుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధర, పెట్రోల్, డీజిల్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. గ్రామాల్లో తాను పర్యటించినపుడు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతీ రైతుకు ఏక కాలంలో రెండు లక్షలు రుణమాఫి చేస్తామని, అర్హులైన ప్రజలందరకీ ఇల్లు కట్టుకోవడానికి రూ. 5 లక్షలు ,ఇందిరమ్మ ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే సిలిండర్ గ్యాస్ ధర రూ. 500లకే అందిస్తామన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మండల అధ్యక్షుడు మండ్లి రాములు, దుడ్డు కృష్ణ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా నియమిస్తూ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## పాలకులను ఆలోచింపజేసే ఫొటోలు తీయాలి

**విశాల భారతి , ఆమనగల్లు :** ఫొటోగ్రాఫర్లు ప్రజా సమస్యలపైన పాలకులను ఆలోచింపజేసేలా ఫొటోలు తీయాలని ఫొటో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం పిలుపునిచ్చారు. ఆమనగల్లు ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఫోటోగ్రఫీ డే ను ఘనంగా నిర్వహించారు. ఫొటో గ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్రే ఫొటోకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సత్యం మాట్లాడుతూ ప్రపంచంలో జరిగే ప్రతీ సంఘటన ఫొటో గ్రాఫర్ చేతి నైపుణ్యం వల్లే నేడు చరిత్ర రూపంలో సజీవ సాక్ష్యంగా కనిపిస్తోందన్నారు. ఫొటో గ్రఫీ వృత్తిపై ఆధారపడిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మాటల్లో చెప్పలేని ఎన్నో భావాలను ఫొటోల ద్వారా చెప్పవచ్చన్నారు. ఒక ఫొటో వందల పదాలకు సమానమని, అపురూపమైన దృశ్యానికి నిదర్శనం ఫొటో అన్నారు. ఫొటో గ్రాఫర్లు సత్యం, శ్రీశైలం, వెంకటేశ్ , జావేద్, గిరి, వెంకటేశ్, గణేష్, అలీం, జబ్బార్, బిక్కు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

**తలకొండపల్లిలో..**

తలకొండపల్లి ఫొటోగ్రాఫర్ యూనియన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ డే సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్రే ఫొటోకు యూనియన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పూలమాల వేశారు.

అనంతరం కేక్ కట్ చేసి మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. యూనియన్ ఉపాధ్యక్షుడు కాలే శేఖర్ , ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శంకర్, ఉపాధ్యక్షుడు యాదగిరి ఫొటో గ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

**కడ్తాలలో....**

మండల కేంద్రంలో కడ్తాల్ ఫొటోగ్రఫీ యూనియన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లూయిస్ డాగ్రే ఫొటోకు పూలమాల వేసి నివాళి అర్పించారు. మండల అధ్యక్షుడు శ్రీశైలం, ఉపాధ్యక్షుడు రబ్బాని, కార్యదర్శి భీష్మ చారి, ట్రెజరర్ కిరణ్, ఫొటోగ్రాఫర్లు శ్రీను, మహేశ్, కృష్ణ ,ధనుంజయ్ గౌడ్, శివ తదితరులు పాల్గొన్నారు.


తలకొండపల్లిలో..


కడ్తాలలో....







వెస్ట్ సిటీలో జరుగుతున్న భూముల వేలం సాధారణ మార్కెట్ ధరల కంటే ఎక్కువగా ఉన్నాయి. ఐదేళ్ల తర్వాత వచ్చే రేట్లు ఇప్పుడే ఉంటున్నాయి. దీంతో సామాన్యుడిలో కొనుగోలు సామర్థ్యం తగ్గిపోయే ప్రమాదం ఉంది. గతంలో హుడాలో జరిగిన వేలంపాటలలో సాధారణ, మధ్యతరగతికి చెందిన వారే ఎక్కువగా కొనుగోలు చేసేవారు. ఇప్పుడు జరుగుతున్న వేలంలో బడా నిర్మాణ సంస్థలు మాత్రమే కొనుగోలు చేసే పరిస్థితి వస్తోంది. దీంతో సాధారణ మార్కెట్ ధరలపై కూడా ప్రభావం చూపుతుంది. వెస్ట్ సిటీలో భూములకు వస్తున్న డిమాండ్‌తో నగరం నలువైపులా మార్కెట్ కంటే భిన్నంగా ధరలు పెరిగే ప్రమాదం ఉంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో భూముల ధరలు పెంచే అవకాశం ఉంది. ఈ క్రమంలో సిటీ రియల్ మార్కెట్ తీరుతెన్నులపై హరిహర నిర్మాణ సంస్థ అధినేత యాదవరెడ్డితో ఈ వారం విశాలభారతి రియల్ టాక్.



# వెస్ట్ సిటీ ధరలతో ఈస్ట్ సిటీకి డిమాండ్

## భూముల వేలంతో బహిరంగ మార్కెట్ ధరలపై ప్రభావం

## 10ఏళ్లలో ఓఆర్‌ఆర్ లోపల భారీగా పెరగనున్న ధరలు

## ఇకపై నగర వ్యాప్తంగా మరింత వేగంగా నిర్మాణ రంగం

## విశాలభారతి రియల్ టాక్‌తో హరిహర నిర్మాణ సంస్థ చైర్మన్ యాదవరెడ్డి.

ఓఆర్‌ఆర్ వెలుపల పుంజుకుంటున్న కమర్షియల్ కార్యకలాపాలతో నివాస ప్రాజెక్టులు క్రమంగా పెరుగుతున్నాయి. దీంతో ఇప్పటివరకు ఇక్కడ ఉన్న పుష్కళమైన ల్యాండ్ బ్యాంకు తరిగిపోతుంది. రానున్న రోజుల్లో ఈ ప్రాంతంలో ఐటీ, ఇండస్ట్రీ, ఫార్మా, ఐటీయేతర కార్యాకలాపాలు పెరిగే అవకాశం ఉండటంతో... మార్కెట్లో ఖాళీ జాగాలు తగ్గిపోయి, పూర్తి స్థాయిలో నిర్మాణం రంగం విస్తరించేందుకు అవకాశాలు ఉన్నాయి. దీనికి తోడు పెరిగిన రవాణా సదుపాయాలతో ఒకప్పుడు సిటీలో నివాసం ఏర్పాటు చేసుకున్న వారు కూడా సిటీ పరిధి దాటి ప్రశాంతమైన వాతావరణంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు ప్రాధాన్యతనిస్తున్నారు. దీంతో వచ్చే 10ఏళ్లలో ఓఆర్‌ఆర్ లోపల ధరలు భారీగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఓఆర్‌ఆర్ వెంబడి ఉన్న అన్ని ప్రాంతాలు కూడా గేటెడ్ కమ్యూనిటీ, లగ్జరీ విల్లా ప్రాజెక్టులు మరింతగా పెరగనున్నాయి. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో ఓఆర్‌ఆర్‌కు సమీపంలో విల్లా ప్రాజెక్టుల నిర్మాణం జోరందుకోవడంతో అనూహ్య రీతిలో మార్కెట్ మారిపోతుంది..

### సిటీ చుట్టూరా మెరుగుపడుతున్న రవాణా..

మెరుగైన రవాణా సదుపాయాలు ఉన్న ప్రాంతాల్లో జనసంచారానికి అనుకూలంగా ఉంటుంది. ఇటీవల కాలంలో అందుబాటులోకి వస్తున్న మెట్రో, మెరుగైన రోడ్లు, లింకు రోడ్ల నిర్మాణం క్రమంగా సిటీ పరిధిని కూడా పెంచేందుకు ప్రభావితం చేస్తాయి. ఈ క్రమంలో నగరానికి నలువైపులా అందుబాటులోకి వస్తున్న ఫ్లైఓవర్లతో మెరుగైన రవాణా సదుపాయం ఏర్పడితే వెస్ట్ సిటీలో ఉద్యోగం చేసిన... నివాసాన్ని అక్కడే ఏర్పాటు చేసుకోకుండా.. తక్కువ ధరలో దొరికే ప్రాంతాలను ఎంపిక చేసుకుంటారు. దీంతో ప్రస్తుతం వెస్ట్ సిటీలో ఉన్న భారీ ధరలకు ప్రత్యామ్నాయంగా నగరం నలు వైపులా రియల్ మార్కెట్ విస్తరించడానికి అవకాశం ఏర్పడుతుంది.

### నగరవ్యాప్తంగా ధరల్లో వ్యత్యాసం...

నగరవ్యాప్తంగా ధరలు ఒకేరీతిలో లేవు. ప్రస్తుతం వెస్ట్ సిటీలో ఎకరం రూ. వంద కోట్లు పలికినట్లుగా ఈస్ట్ సిటీలో లేదు. అదే విధంగా వెస్ట్ సిటీకి సమీపంలో ఉన్న బుద్వేల్‌లోనే ఆ స్థాయిలో ధరలు రావడం లేదు. ప్రస్తుతం ఈస్ట్ తోపాటు నార్త్, సౌత్ ప్రాంతాల్లో ఎకరం రూ. 20 నుంచి 40 కోట్ల మేర దొరికే ల్యాండ్ ప్యాకెట్స్ ఇంకా ఉన్నాయి. అయితే ప్రభుత్వం రూపొందించిన గ్రిడ్ పాలసీకి అనుగుణంగా ఆయా ప్రాంతాల్లో డెవలప్ చేయగలిగితే... మరో 15ఏళ్లలో సిటీవ్యాప్తంగా ఒకేరీతిలో ధరలు ఉండేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఇప్పటికే ప్రకటించిన గ్రిడ్ పాలసీలో భాగంగా నాచారం, చెర్లపల్లి, ఉప్పల్ వంటి పారిశ్రామిక ప్రాంతాలను అభివృద్ధి చెందితే మార్కెట్ కూడా దానికి అనుగుణంగా పెరుగుతుంది. సిటీ నలువైపులా ఇండస్ట్రీలను ప్రోత్సహించడం వలన క్రమంగా నిర్మాణ రంగం కూడా ప్రభావితం అవుతుంది. అదేవిధంగా

### వెస్ట్ కంటే ఈస్ట్‌లోనే తక్కువ ధర

మారుతున్న లైఫ్ స్టయిల్‌కు అనుగుణంగా హైరైజ్ భవనాలు నగరంలోని అన్ని ప్రాంతాలకు విస్తరిస్తున్నయి. హైటెక్ సిటీ తరహాలో మోడ్రన్ సౌలతులతో కూడిన ప్రాజెక్టులు ఈస్ట్ సిటీలోనూ కొలువుదీరుతున్నాయి. కస్టమర్ల నుంచి మంచి స్పందన ఉంది. క్రమంగా ఐటీ కంపెనీలు ఇక్కడి నుంచి కార్యాకలాపాలు నిర్వహిస్తున్నాయి. రానున్న రోజుల్లో హైరైజ్ కల్చర్ శరవేగంతో అభివృద్ధి చెందుతుంది. ఉప్పల్ రింగు రోడ్డు కేంద్రంగా హైరైజ్ కల్చర్ విస్తరిస్తున్నది. ఫిర్జాదిగూడలో హరిహర శ్రీసాయి వీరాధ్య బ్రాండ్ నేమ్‌తో 10ఫ్లోర్లలలో, 214 యూనిట్ల ప్రాజెక్టును కస్టమర్ల ముందుకు తీసుకు రానున్నాం. పోచారం క్రాస్ రోడ్డు, వరంగల్ హైవేకు ఆనుకుని హరిహర శ్రీసాయి కాకతీయ పేరుతో మరో హైరైజ్ ప్రాజెక్టును 360యూనిట్లతో 15 ఫ్లోర్లతో నిర్మిస్తున్నాం. ఇటీవలే లాంఛ్ చేయగా మూడేళ్లలో ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కానుంది. ఒకప్పుడు హైరైజ్ ప్రాజెక్టులు అంటే కేవలం వెస్ట్ జోన్‌లోనే ప్రయార్టీ ఇచ్చేవారు. కానీ వెస్ట్ సిటీ ధరల కంటే తక్కువగా ఉండే ఈ ప్రాంతంలో కొనుగోలు చేయడం ఉత్తమం. ఇక నిర్మాణ, భూముల ధరలు కూడా తక్కువే ఉండటంతో... సాధారణ, మధ్య తరగతి జనాలకు కూడా హైరైజ్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టులను అందుబాటు ధరల్లో అందించడానికి ఆస్కారం ఉంటుంది.




### మారుతున్న ట్రెండ్...

ఒకప్పుడు ఇతర మెట్రో నగరాల కంటే భూముల ధరలు తక్కువగా ఉండేవి. కానీ భూముల వేలానికి వస్తున్న డిమాండ్ క్రమంగా ఇక్కడి ధరలను కూడా పెరిగేలా చేస్తోంది. అయితే కమర్షియల్ స్పేస్, రెంటల్ ధరలు అన్ని మెట్రో కంటే తక్కువగానే ఉన్నాయి. అయినప్పటికీ మార్కెట్లో క్రయవిక్రయాలకు హైదరాబాద్ సరైన ఎంపికగా మారుతుంది. దీంతో సిటీ వ్యాప్తంగా హైరైజ్ భవనాలు, లగ్జరీ విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీ అపార్టుమెంట్ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తున్నాయి. ప్రస్తుతం హైరైజ్ భవనాల ట్రెండ్ నడుస్తోంది. దీంతో వెస్ట్ సిటీలోనే కాకుండా నలువైపులా ముఖ్యంగా ఈస్ట్ సిటీలో అత్యంత వేగంగా ఈ కల్చర్ అభివృద్ధి చెందుతోంది. నగరంలో పుష్కళంగా లభించే భూములతో ఆకాశ హర్మ్యాల ఎత్తు విషయంలో కొంత నియంత్రించడం మంచిదే. దీనివల్ల నగర వ్యాప్తంగా ఒకేరీతి భవనాలు నిర్మించేందుకు వీలు ఏర్పడుతుంది. ఇతర నగరాలతో పోల్చినట్లుగా ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్‌లో ఎలాంటి ఆంక్షలు లేకపోవడంతో పదుల అంతస్తుల ఉండే భవనాలు క్రమంగా పెరుగుతున్నాయి. దీని వల్ల ఒకే ప్రాంతానికి డిమాండ్ పెరుగుతుంది. నగర విస్తరణ వేగం తగ్గిపోతుంది.

### హైరైజ్‌లకు ధీటుగా విల్లా ప్రాజెక్టులు...

ట్రెండ్ హైరైజ్ భవనాలు నడుస్తున్న... విల్లా ప్రాజెక్టులకు మరింత ఆదరణ ఉంది. వీటికి కూడా కొనుగోలుదారులు మొగ్గుచూపుతున్నారు. వెస్ట్ సిటీలో దొరికే ఖరీదైన అపార్టుమెంట్ల కంటే... అంత కంటే తక్కువ ధరలో విలాసవంతంగా ఉండే సొంతిళ్లను కొనేందుకు ప్రాధాన్యతనిస్తున్నారు. ఈ క్రమంలో సాధారణ, ఎగువ మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో ఉండే విల్లాలు మార్కెట్లోకి వస్తున్నాయి. కరోనా తర్వాత సొంతింటి నిర్మాణంలో అభిరుచులు మారడంతో విల్లాలపై మోజుపడుతున్నారు. కొనుగోలు సామర్థ్యాన్ని అనుగుణంగా ప్రాజెక్టులను ఎంపిక చేసుకుంటున్నారు. అయితే విల్లా, గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టుల డిమాండ్‌కు తగినట్లుగా నిర్మిస్తున్నాం. విల్లా గేటెడ్ కమ్యూనిటీలో ఉండే మెరుగైన వసతులు, భద్రతా సౌకర్యాలు, విలాసవంతమైన జీవన ప్రమాణాల దృష్ట్యా విల్లా ప్రాజెక్టులకు ఆసక్తి చూపుతున్నారు. అందుకే ఆరున్నర ఎకరాల విస్తీర్ణంలో ట్రిపులెక్స్ విల్లాలను కీసర ఓఆర్‌ఆర్ జంక్షన్‌లో హరిహర విల్లాలు అందుబాటులో ఉన్నాయి.

### ఎక్కువ నిర్మాణాలతోనే ఇన్వెంటరీ...

ఇటీవల కాలంలో హైదరాబాద్ వేదికగా కొనుగోలుకు తగినట్లుగా నిర్మాణాలు జరిగేవి. కానీ అందుబాటులోకి కొనుగోలుతో సంబంధం లేకుండా భారీగా ప్రాజెక్టులు రావడమే ఇన్వెంటరీకి కారణం. కానీ ఇక్కడ కొనుగోలు ఏ మాత్రం ఆగిపోలేదు. ఏటా కొనుగోళ్లు క్రమంగా 10 నుంచి 15 శాతం పెరుగుతున్నప్పటికీ... అంతకు మించిన ప్రాజెక్టుల లభ్యత వలన అమ్ముడుపోని ప్రాజెక్టులు జాబితాలో చేరుతున్నాయి. అయితే వీటితో హైదరాబాద్ మార్కెట్‌పై ఏమాత్రం ప్రతికూలంగా ఉండదు. ఎందుకంటే.. ప్రస్తుతం ఎన్నికల సమయం కావడంతో కొంత క్రయవిక్రయాలు మందగించిన... వచ్చే ఏడాది మార్చి తర్వాత భారీ స్థాయిలో అమ్మకాలు జరిగే పరిస్థితి ఉంది. దీనికితోడు పెరుగుతున్న ఉద్యోగ అవకాశాలు, తక్కువ లివింగ్ కాస్ట్ వంటి అంశాలతో నగరానికి వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. దానికి అనుగుణంగా ఏర్పడే డిమాండ్‌ను ప్రస్తుతం ఉన్న ఇన్వెంటరీ సరిపోతుంది. అయితే అధికంగా అందుబాటులోకి వస్తున్న ఇన్వెంటరీ, భారీగా పెరుగుతున్న ధరలతో వెస్ట్ సిటీపై కొంత ప్రతికూల ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి.



# జెంటిల్‌మన్ 2 సినిమా గ్రాండ్ గా ప్రారంభం

మెగా ప్రొడ్యూసర్ కె.టి కుంజుమోన్ జెంటిల్‌మన్ 2 సినిమా లాంచింగ్ ఈవెంట్, ఆస్కార్ విజేత సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి గారికి సన్మాన కార్యక్రమం చెన్నైలోని ఎగ్మోర్‌లోని రాజా ముత్తయ్య హాల్‌లో గ్రాండ్ గా జరిగింది. సినీ పరిశ్రమకు చెందిన లీడింగ్ ఫిల్మ్ మేకర్స్, నిర్మాతలు, ప్రముఖులు పాల్గొన్న ఈ వేడుకు అంగరంగ వైభవంగా జరిగింది. సమాచార, ప్రసార, మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ రాష్ట్ర మంత్రి ఎల్ మురుగన్, గౌరవనీయులు జపాన్ కాన్సులేట్ జనరల్ శ్రీ .టాగా మసయుకి, పీపుల్ ఆఫ్ రిపబ్లిక్ ఆఫ్ బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషన్ డిప్యూటీ హెడ్ ఆఫ్ మిషన్ MD. అరిఫుర్ రెహమాన్, సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఛాంబర్ ప్రెసిడెంట్ రవి కొట్టారా కారా, శ్రీమతి ఐరిన్ కుంజుమోన్ జ్యోతి ప్రజ్వలన చేసి జెంటిల్‌మన్ 2 చిత్రాన్ని గ్రాండ్ గా లాంచ్ చేశారు. అనంతరం ఆస్కార్ విజేత సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి గారిని చిత్రబృందం, తమిళ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఘనంగా సత్కరించారు.

# మహిళల గొప్పతనాన్ని చాటే సత్య



సమాజం పట్ల బాధ్యత ఉన్న హీరోల్లో సుప్రీం హీరో సాయిధరమ్ తేజ్ కూడా ఉంటారు. ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. తన సంపాదనలో కొంత ఛారిటీ కూడా చేస్తుంటారు. విజయవాడలోని వృద్ధాశ్రమం తో పాటు తెలంగాణలోని ఓ ఊళ్లో 100 మందికి పైగా ఉన్న స్కూల్ లోని పిల్లల బాధ్యత కూడా తీసుకున్నారు. అలాగే తేజ్ కు మహిళల పట్ల అమితమైన గౌరవం ఉంటుంది. ఇప్పటివరకు ఆయన నటించిన సినిమాల్లో అది స్పష్టంగా కనిపిస్తుంది. ఇటీవల విరూపాక్ష, బ్రో వంటి వరుస విజయాలు అందుకున్నారు తేజ్. తాజాగా మహిళల గొప్పతనాన్ని చాటే ఓ షార్ట్ ఫిలింలో నటించారు. ఏ ఫంక్షన్ లో అయినా మహిళల గురించి వారి భద్రత గురించి చాలా గొప్పగా చెప్పే సాయి ధరమ్ తేజ్ కి ఆడవారంటే చాలా గౌరవం. అందుకే ఆడవారు లేకుంటే ప్రపంచం లో ఎవరికి మనుగడ వుండదు అనే దాన్న బలంగా ఈ చిత్రంతో తీసుకువెళ్ళాలనే ఉద్దేశ్యం తో షెడ్యూల్ ఎంత బిజిగా వున్నా కూడా సత్య అనే సినిమాలో నటించారు. సీనియర్ నటుడు నరేష్ గారి కుమారుడు హీరో నవీన్ విజయ్ కృష్ణ ఈ షార్ట్ ఫిలిం కి దర్శకత్వం వహించారు. కలర్స్ స్వాతి ఫిమేల్ లీడ్ గా సాయి ధరమ్ తేజ్ కి జంటగా నటించింది. దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్, హన్షిత దీన్ని నిర్మించారు. రీసెంట్ గా ఈ షార్ట్ ఫీచర్ నుంచి సోల్ ఆఫ్ సత్య అనే మ్యూజికల్ షార్ట్‌ను రామ్ చరణ్ విడుదల చేసి టీమ్ ను అభినందించారు. మన కోసం దేశ సరిహద్దుల్లో ప్రాణాలను అర్పిస్తున్న సైనికులకు, వారి వెనుకున్న ఎందరో తల్లులు, భార్యలు, అక్కలు, చెల్లెళ్లకు నివాళి గా.. మంచి కాన్సెప్ట్ తో ఈ షార్ట్ ఫిల్మ్ ను రూపొందించారు.

# గ్లామర్ డోస్ పెంచుతున్నా..?



టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తిరుగులేని ఇమేజ్ సంపాదించుకున్న పూజా హెగ్డే తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకుంది. వరుస సక్సెస్ లతో టాప్ హీరోయిన్ చైర్ లోకి వచ్చిన ఈ బ్యూటీకి గతకొంతకాలంగా అస్సలు కలిసిరావడం లేదని చెప్పాలి. గత ఏడాది రాధేశ్యామ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చిన పూజా హెగ్డే కెరియర్ లో బిగ్గెస్ట్ డిజాస్టర్ ని తన ఖాతాలో వేసుకుంది. ఎన్నో అంచనాల మధ్య వచ్చిన మూవీ ఊహించని విధంగా చేదు ఫలితాన్ని ఇచ్చింది. ఆతరువాత సల్మాన్ ఖాన్ కి జోడీగా చేసిన కిసీకి జాన్ కిసీకా భాయ్ మూవీ కూడా డిజాస్టర్ అయ్యింది. సౌత్ ఇండియన్ ఫ్లేవర్ ని హిందీలో ఆవిష్కరించే ప్రయత్నం ఈ సినిమాతో చేసిన వర్క్ అవుట్ కాలేదు. ఇలా రెండు పెద్ద డిజాస్టర్స్ రెండు ఇండస్ట్రీలలో వచ్చాయి. తరువాత ఏమైందో ఏమో కానీ గుంటూరు కారం సినిమాలో మెయిన్ హీరోయిన్ పాత్ర నుంచి పూజా హెగ్డేని తొలగించారు. అలాగే హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ తో చేయాల్సిన ఉస్తాద్ భగత్ సింగ్ ప్రాజెక్ట్ నుంచి కూడా పూజాని పక్కన పెట్టారు. ఈ రెండు చిత్రాలలో ఆమె క్యారెక్టర్ కోసం శ్రీలీల తీసుకున్నారు. విజయ్, పరశురామ్ సినిమాలో ఫైనల్ వరకు పూజా హెగ్డే పేరు వినిపించింది. సడెన్ గా మృణాల్ ఠాకూర్ ఆ ప్లేస్ లోకి వచ్చింది. రవితేజతో ఒక సినిమా డిస్కషన్ జరుగుతున్నాయని టాక్ వచ్చింది. ఇప్పుడు అది కూడా లేదు. ఇలా చేతి వరకు వచ్చిన ప్రాజెక్ట్స్ అన్ని కూడా పోతున్నాయి. డేట్స్ అడ్జస్ట్ చేయలేక అనే రూమర్ వినిపించిన అందులో వాస్తవం ఉండే ఛాన్స్ లేదు. ఎందుకంటే ప్రస్తుతం పూజా చేతిలో ఒక్క సినిమా కూడా లేదు. ఓ విధంగా ఈ ఏడాది మొత్తం పూజా హెగ్డేని బ్యాడ్ లక్ వెంటాడుతుంది. అయితే చేతిలో సినిమాలు లేకపోయిన అమ్మడు ఫోటోషూట్ లకి మాత్రం కొదవ ఉండటం లేదు. సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తన అందాలని బంధీ చేసే ఫోటోలు, వీడియోలని షేర్ చేస్తూ ఫ్యాన్స్ కి వినోదం అందిస్తూ ఉంటుంది. తాజాగా ఇన్ స్టాగ్రామ్ లో సన్ బ్లూస్ అంటూ వైట్ కలర్ కాస్ట్యూమ్స్ లో సముద్ర తీరంలో అప్పడే ఒడ్డుకు కొట్టుకొచ్చిన అందాల జలకన్యల దేహపు అందాలతో కుర్రకారు గుండెల్లో తుఫాన్ సృష్టిస్తోంది. ఈ వీడియోని 4 లక్షల మందికి పైగా లైక్ చేయడం విశేషం.

# మహానటులు ట్రైలర్ రిలీజ్



దర్శకుడు అశోక్ కుమార్ తెరకెక్కించిన కొత్త సినిమా మహానటులు. ఏబీఆర్ ప్రొడక్షన్స్ అండ్ ఏబీఆర్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై అనిల్ బోధిరెడ్డి, డాక్టర్ తిరుపతి ఆర్ యర్రంరెడ్డి నిర్మించారు. అభినవ్ మణికంఠ, గోల్డీ నిస్సీ, మ్యాడీ వీజే, పవన్ రమేష్, భరత్ రెడ్డి తదితరులు కీలక పాత్రల్లో నటించారు. జాతిరత్నాలు తరహాలో హిలేరియస్ ఎంటర్ టైనర్ గా రూపొందిన "మహానటులు" సినిమా ఈ నెల 25న గ్రాండ్ గా రిలీజ్ కు రెడీ అవుతోంది. రీసెంట్ గా మేకర్స్ ఈ సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేశారు. కామెడీ, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో "మహానటులు" ట్రైలర్ ఆకట్టుకుంది. ముగ్గురు జాబ్ లెస్ లేజీ కుర్రాళ్లు స్టాండప్ కమెడియన్ శీను, ఫిలిం క్రిటిక్ టీబీ, మీమర్ పరదేశి లైఫ్ ను సరదాగా చూపించారు దర్శకుడు అశోక్ రెడ్డి. ఒక అందమైన అమ్మాయి ఫ్రెండ్ కావడంతో వీళ్ల లైఫ్ లో జోష్ స్టార్టవుతుంది. కానీ ఆ అమ్మాయి మనిషా, దెయ్యమా అనే సందేహాలతో కథలో ట్విస్ట్ మొదలై ఏ ముగింపు తీసుకున్నాయి అనే అంశాలతో ట్రైలర్ ఆసక్తికరంగా ముగిసింది. "మహానటులు" సినిమా ఈ నెల 25న గ్రాండ్ గా రిలీజ్ కు రెడీ అవుతోంది.



# ఈ బ్యూటీకిది గోల్డెన్ ఛాన్స్!

`లోఫర్` తో టాలీవుడ్ కి పరిచయమైన దిశా పటానీ సుపరిచితమే. ఆ సినిమా ఆశించిన ఫలితం ఇవ్వనప్పటికీ అమ్మడు బాలీవుడ్ కెళ్లి బిజీ అయిపోయింది. `ధోనీ`..`వెల్కమ్ న్యూయార్క్`..`భాగీ` లాంటి విజయాలతో బాగానే ఫేమస్ అయింది. దీంతో బాలీవుడ్ పరంగా చూసుకుంటే కెరీర్ సాఫీగానే సాగిపోతుంది. ఈ నేపథ్యంలో బ్యూటీకి సౌత్ ఇండస్ట్రీలో సత్తా చాటుకునే అవకాశం మరోసారి వరించింది. `ప్రాజెక్ట్ -కె`..`కంగువ` లాంటి పాన్ ఇండియా ప్రాజెక్ట్ లో కీలక పాత్రకి ఎంపికైన సంగతి తెలిసిందే. ఎంతో మంది భామ మణులున్నా వారెవ్వరికీ రాని అవకాశం అమ్మడికి దక్కింది. ఆ రంకగా లక్కీ అనే అనాలి. ఓ రకంగా ఇది బంగారం లాంటి అవకాశం. సూర్య సరసన నటిస్తోన్న `కంగువ` ఏకంగా పది భాషల్లో రిలీజ్ అవుతుంది. ఇదొక పిరియాడిక్ చిత్రం. సూర్య కెరీర్ లో నే తొలి భారీ బడ్జెట్ చిత్రమిది. స్ ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో అంచనాలు స్కైని టచ్ చేస్తున్నాయి. కోలీవుడ్ లో ఇప్పటివరకూ ఒక్క సినిమా కూడా చేయకుండానే దిశ పటానీ అందుకున్న అవకాశం ఇది. ఇదే ఓ గొప్ప అవకాశం అనుకుంటే ఇంతకు మించిన సంచలన చిత్రం `ప్రాజెక్ట్ -కె` లో భాగమవ్వడం. ఇందులో ప్రభాస్ సరసన దీపికా పదుకొణే నటిస్తున్నా...సెకెండ్ లీడ్ లో దిశాపటానీ నటించడం విశేషం. ఇందులో సాహసోపేతమైన పాత్రలో అమ్మడు కనిపించబోతుంది. ఇలా ఒకేసారి తమిళ..తెలుగు బిగ ప్రాజెక్ట్ లో నటించడంతోనే దిశ పేరు మార్కెట్ లో మారు మ్రోగిపోతుంది. అవి రిలీజ్ అయి హిట్ అయితే ఆమె రేంజ్ మరోలా ఉంటుందనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా పాన్ ఇండియాని షేక్ చేయడం ఖాయం. ఇక బాలీవుడ్ లో `యోధ` అనే యాక్షన్ థ్రిల్లర్లో కూడా నటిస్తోన్న సంగతి తెలిసిందే. డిసెంబర్ లో ప్రేక్షకుల ముందుకొస్తున్న సినిమాపై భారీ అంచనాలున్నాయి.



# 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' పోస్టర్ రిలీజ్

కలర్ ఫోటో, రైటర్ పద్మభూషణ్ వంటి హిట్ చిత్రాలతో ప్రతిభ గల హీరోగా పేరు తెచ్చుకున్నారు సుహాస్. ఆయన హీరోగా నటిస్తున్న కొత్త సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్. ఈ చిత్రాన్ని జీఏ 2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమాకు దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నారు. శనివారం సుహాస్ బర్త్ డే సందర్భంగా ఈ సినిమా నుంచి ఆయన బర్త్ డే స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు చిత్రబృందం. కామెడీ డ్రామా కథతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో మ్యారేజ్ బ్యాండ్ లీడర్ మల్లి క్యారెక్టర్ లో సుహాస్ కనిపించనున్నారు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ లో సుహాస్ లుక్ ఆకట్టుకునేలా ఉంది. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉందీ సినిమా. అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ సినిమా టీజర్ ను త్వరలో రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించారు.

# ఆగస్ట్ 25న 'నేనేనా'

2012లో రిలీజైన ఎస్ఎంఎస్ (శివ మనసులో శృతి) సినిమాతో తెలుగు సినీ రంగంలో అడుగు పెట్టింది రెజీనా కసాండ్రా . తన అందం, అభినయంతో అతి తక్కువ కాలంలోనే వరుస అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఫ్యాన్ బేస్ ను పెంచుకుంది. ముఖ్యంగా రొటీన్ లవ్ స్టోరీ, కొత్తజంట, పిల్లా నువ్వు లేని జీవితం, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ వంటి చిత్రాలతో మంచి పేరును సాధించుకుంది. రెజీనా ప్రస్తుతం ఆపిల్ ట్రీ స్టూడియోస్ ప్రొడక్షన్ లో "సూర్పనగై" అనే సినిమాను చేస్తుంది. కార్తీక్ రాజు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో అక్షర గౌడ , అలీ ఖాన్ , జై ప్రకాష్ వంటి కీలక నటులు నటిస్తున్నారు. శ్యామ్ సి ఎస్ సంగీతం అందిస్తున్నారు. జాంబిరెడ్డి సినిమాతో మంచి హిట్ అందుకున్న ఆపిల్ ట్రీ స్టూడియోస్ ప్రొడక్షన్ పై ఈ చిత్రం తెరకెక్కింది. కాగా, అన్ని పనులను పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆగస్ట్ 25న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతుంది. ఈ చిత్రానికి క్లీన్ U/A సర్టిఫికేట్ ను సెన్సార్ సభ్యులు ఇచ్చారు. సినిమా విభిన్నంగా ఉందని, మంచి కంటెంట్‌తో వస్తుంది అంటూ మూవీ యూనిట్‌ని సెన్సార్ సభ్యులు అభినందించారు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.